RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

స్టాఫ్ రిపోర్టర్స్ & రిపోర్టర్స్ కావలెను
వుదయం
తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని
అన్ని జిల్లాల నుండి ఆసక్తిగల అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను
క్రింద ఇవ్వబడిన ఈ మెయిల్‌కి దరఖాస్తులు పంపగలరు.
అనుభవానికి తగిన వేతనం ఇవ్వబడును
♦ సీనియర్లకు ప్రాధాన్యం ♦ కొత్తవారికి కూడా అవకాశం
నియామకాలు జరుగుతున్నాయి. వెంటనే సంప్రదించండి
E-mail: bureauchiefvoodayam@gmail.com Cell: 9494614805

సంపుటి : 11 ‖ సంచిక : 257 ‖ గుంటూరు ‖ మంగళవారం, మార్చి 11, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## ఏపీలో అక్కడ ఉచిత బస్సు ప్రయాణం..

# ప్రారంభించిన లోకేష్..





ఏపీలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం మొదలైపోయింది. అది కూడా ఎలక్ట్రిక్ బస్సులలో.. అదేంటీ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఇంకా ప్రభుత్వం ప్రారంభించనే లేదు కదా అని ఆశ్చర్యపోకండి. ఇది వేరే.. మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్ సర్వీసులను ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రెండు ఎలక్ట్రిక్ బస్సులను నారా లోకేష్ సోమవారం ప్రారంభించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద మేఘా ఇంజనీరింగ్ సంస్థ ఈ రెండు ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చింది. ఈ రెండు ఎలక్ట్రిక్ బస్సులలో ప్రయాణం పూర్తిగా ఉచితం. ఒక బస్సును మంగళగిరి ఎయిమ్స్‌కు, మరో బస్సులు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి నడపనున్నారు.మరోవైపు సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ ఆస్పత్రి, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వీటిని ఏర్పాటు చేసినట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు మెగా ఇంజనీరింగ్ సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.2.4 కోట్ల విలువైన రెండు ఒలెక్ట్రా బస్సులను ఉచితంగా అందించిందని నారా లోకేష్ వివరించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులలో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ వరకూ , మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని నారా లోకేష్ తెలిపారు.ఎయిమ్స్‌కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 వరకు అందుబాటులో ఉంటుంది. 18 సీట్ల సామర్థ్యంతో ఉన్న ఈ బస్సు.. ఒక్కసారి ఛార్జ్ చేస్తే150 కి.మీ. వరకు ప్రయాణించగలదు.గుంటూరు, మంగళగిరికి ఎలక్ట్రిక్ బస్సులుమరోవైపు గుంటూరు, మంగళగిరికి ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించే ఆలోచనలో కేంద్రం ఉంది, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రతి పట్టణానికి 100 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు పెమ్మసాని తెలిపారు. అందులో భాగంగానే గుంటూరు, మంగళగిరికి కూడా ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గుంటూరులోని ఎన్టీఆర్ బస్టాండ్‌ను కేంద్ర మంత్రి పెమ్మసాని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగానే ఈ వివరాలను వెల్లడించారు.





### ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను

# వెంటనే పరిశీలించాలి

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ : జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ద ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి. వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదని పొంగులేటి సూచించారు.

# ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

### పాత ప్రాజెక్టుల నిర్వహణ పై దృష్టి పెట్టండి

### నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



హైదరాబాద్ : ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సాగునీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు పలు అంశాలు చర్చించారు.ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, AMRP లో ఐదవ పంపు ఏర్పాటు చేసుకునే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తిగా స్టడీ చేసి గోదావరి నీటితో పాలేరు రిజర్వాయర్ ను పరిపుష్టం చేసే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గోదావరి పరిధిలో బస్వాపూర్ మొదలు సింగూరు వరకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏదుల నుంచి వట్టెం – ఏదుల కాలువలు గుర్తు చేసుకోవాలని ఆదేశించారు.డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో చివరి దశకు చేరుకున్న ప్రాజెక్టులను పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో వివిధ ప్రాజెక్టుల కింద ఉన్న భూ సేకరణ, పాత ప్రాజెక్టుల నిర్వహణ, క్యాపిటల్ వర్క్స్ పై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునికరించుకోవడం, కాలువలకు లైనింగ్ ద్వారా ప్రాజెక్టుల జీవితకాలం పెరుగుతుందని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. గత పది సంవత్సరాల పాటు పరిపాలించిన వారు కేవలం ఒక్క కాలేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించి, రాష్ట్రంలో ఉన్న పాత ప్రాజెక్టుల నిర్వహణ అంశాన్ని గాలికి వదిలేయడంతో అవి ప్రమాదంలో పడే పరిస్థితి ఎదురైందని వివరించారు. పాత ప్రాజెక్టులను కాపాడుకునేందుకు మెయింటెనెన్స్ పనులు చేసుకుంటూనే, కేంద్ర నుంచి వివిధ పథకాల ద్వారా నిధులు రాబట్టేందుకు ఉన్న అవకాశాలను త్వరితగతిన పరిశీలించాలని మంత్రులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక లీగల్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మీడియం, మైనర్ ప్రాజెక్టుల గేట్ల పరమతులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువలను బలోపేతం చేసుకునే పనులపై దృష్టి పెట్టాలని సూచించారు.గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు అడ్డగోలుగా ఎక్కువ వడ్డీ రేట్లు కు అప్పులు తేవడంతో ఆ భారం ప్రస్తుత ఖజానా నిర్వహణపై పడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు 10% వడ్డీ రేటుకు అప్పులు తేగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ వడ్డీ రేట్లు 8 శాతానికి తగ్గించేందుకు అధికారులు మంచి ప్రయత్నం చేశారని మంత్రులు తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. ఈ పథకం నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్య దాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ENC జనరల్ అనిల్, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, R &R కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి, O &m ENC విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్ : బుధవారం నుంచి రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు



హైదరాబాద్ : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయటానికి సోమవారం ఆఖరు రోజు కావటంతో కాంగ్రెస్, బీఆర్ ఎస్, సీపీఐ నుంచి మొత్తం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. అధికార కాంగ్రెస్ నుంచి సినీ నటి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ నుంచి దాసోజు శ్రావణ్, సీపీఐ నుంచి నెల్లి సత్యం నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల వెంట సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు రాగా, బీఆర్ ఎస్ అభ్యర్థి వెంట ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర నాయకులు, సీపీఐ అభ్యర్థి వెంట ఆ పార్టీ సీనియర్ నేత కె.నారాయణ తదితరులు ఉన్నారు.

# 15 నెలలు... 1,50,000,00,00,000 అప్పు

- ♦ అప్పులు తీసుకొచ్చి బడా కాంట్రాక్టర్లకు పంచుతున్న రేవంత్ సర్కార్
- ♦ సీఎంకు పేదల పట్ల ఆలోచన లేదు
- ♦ లక్ష 50 వేల కోట్లు అప్పు తెచ్చి కూడా ఆడపిల్లలకు ఒక్క స్కూటీ కూడా ఇవ్వలేదు
- ♦ లక్ష 50 వేల కోట్ల అప్పు తెచ్చి కూడా ఒక్క మహిళకూ 2500 ఇవ్వడం లేదు
- ♦ అప్పులు, ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- ♦ కేసీఆర్ పదేళ్లలో 50 లక్షల కోట్ల సంపద సృష్టించారు
- ♦ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. 15 నెలల పాలనలో రేవంత్ రెడ్డి సర్కారు రూ. లక్షా 52 వేలకుపైగా అప్పులు చేసిందని ఎండగట్టారు. కానీ పేద ప్రజలకు ఒక్క మంచి పనీ చేయలేదని, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, మరి ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. అప్పులు, ఖర్చులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ.... తెలంగాణ గొప్పగా, ఉన్నతంగా ఉందంటూ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పదేళ్లలో కేసీఆర్ చాటిచెప్పి పెట్టుబడులను ఆహ్వానిస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగలేదని అబద్దాలు చెబుతున్నారని, ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమని మండిపడ్డారు. దాంతో దేశంలో ఉన్న అన్ని పత్రికలు కూడా తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో ఉందని రాశాయని, ఇది బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల రేవంత్ రెడ్డికి గౌరవం లేదని విరుచుకుపడ్డారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కనీసం రూ 500 కోట్లు కూడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టడానికి (మూలధన వ్యయం) ఖర్చు చేయలేకపోతున్నామని, రాష్ట్రానికి రూ 5500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం రావడం లేదని అని అబద్దాలు చెప్పారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రానికి నెలకు రూ 18 వేల కోట్లు వస్తున్నాయని, రూ 6 వేల కోట్లు ఖర్చవుతున్నాయని, దాదాపు రూ 12 వేల కోట్లు రాష్ట్రానికి మిగులుతున్నాయని వెల్లడించారు.

సగటున దాదాపు రూ 3 వేల కోట్లు మూలధన వ్యయంగా ఖర్చు చేస్తున్నారని, కానీ ముఖ్యమంత్రి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాలు ముఖ్యమంత్రికి తెలియదా లేక అవగాహన లేదా..? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుండా తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి దొంగ లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. తప్పుడు లెక్కలతో సొంత రాష్ట్రాన్ని అవమానిస్తున్న ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి సామాజిక స్పృహ, దృక్పథం లేదని, హామీలు అమలు చేయాలన్న నియ్యత్ లేదని, భవిష్యత్తు పట్ల దూరదృష్టి లేదు పేదల కడుపునింపాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. 15 నెలల్లో పేదలకు ఒక్క మంచి పనీ చేయలేదని, కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిరంతరం కొనసాగుతుందని వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత పెద్దవాళ్లపై ఉందని, పేద వాళ్లపై లేదని విమర్శించారు. 2023 నవంబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షా 50 వేల కోట్లు అప్పు చేసిందని, అంటే సగటున నెలకు రూ 10 వేల కోట్లు అప్పు తెస్తున్నారని, మరి ఈ డబ్బులన్నీ ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం లేదు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకం సంపూర్ణంగా అమలు కాలేదు, వరికి బోనస్ బోగస్ అయింది.. ఈ డబ్బులు ఎక్కడికి పోతున్నాయని నిలదీశారు. కాగా, “కేసీఆర్ లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చారని బద్నాం చేశారు. కేసీఆర్ చేసిన అప్పుకు ప్రతీ పైసాకు లెక్క చెప్తాం. మరి లక్షా 50 వేల కోట్ల అప్పుకు లెక్క చెప్తారా ? పదేళ్లలో కేసీఆర్ కేవలం 4 లక్షల 30 వేల కోట్లు అప్పు తెచ్చారు. కానీ అంతకు రెట్టింపు అభివృద్ధి చేశారు.. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ 90 వేల కోట్లు ఖర్చు చేశారు, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ లక్షా 35 వేల కోట్లు , మిషన్ భగీరథకు – 37 వేల కోట్లు, రుణమాఫీకి – రూ 30 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు – 36 వేల కోట్లు, రైతు బంధుకు – 73 వేల కోట్లు , రైతు బీమాకు – 6800 కోట్లు, విద్యుత్తు రంగంపై – రూ లక్షా 38 వేల కోట్లు, ఆరోగ్య రంగంపై – 61 వేల కోట్లు, సంక్షేమ రంగంపై రూ – 2 లక్షల 83 వేల కోట్లు ఖర్చు చేశారు. అప్పు 4 లక్షల కోట్లు అయితే.. సృష్టించిన సంపద 50 లక్షల కోట్లు.” అని వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## తీరని దాహార్తిలో దేశ జనాభా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి.

కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది.

మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు.

దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం

"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హొహ్హొ నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావు ది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవ పెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకే తర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవ పెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అని తిను బండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు' అని ధూమ పానం అనర్థాల గురించి హెచ్చరిం చినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవ పెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్' అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకు డు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయా ళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరస య్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకా లలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయ ణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్ళి, తను నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఆయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టా డు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వర రావు, ఘంటసాల వెంకటేశ్వర రావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయ య్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జోడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి. 75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండ గొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది. పద్యం ఆయన గళంలో వయ్యారా లు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడు తున్నది పాత్రలేమో, పాత్రదారు లేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలి గింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారా లను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలు లో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించ లేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు .ఆయన 78 సంవత్సరాల వయసు లో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

# పాండిత్యానికి ప్రతిరూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ది పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ట విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్తి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్ధన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాధ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్ధ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్జల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.

# భక్తుల కల్పతరువు నారసింహుడు

ఫాల్గుణ శుద్ధ ద్వాదశిని నృసింహ ద్వాదశి అంటారు. నరసింహ ద్వాదశిగా ప్రసిద్ధి చెందిన గోవింద ద్వాదశి హోలీకి ముందు ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్ష ద్వాదశి తిథి నాడు వస్తుంది. భారత దేశంలోని అనేక వైష్ణవాలయాల్లో ఈ రోజున విశేషంగా ఉత్సవాలు జరుపు తారు. ఫాల్గుణ మాసంలో వచ్చే నృసింహ ద్వాదశి వైష్ణవ ఆలయా లను సందర్శించడం ద్వారా శుభఫలితాలు చేకూరుతాయని సాంప్రదాయ ఆచరణాసక్తుల విశ్వాసం. భగవంతుని అవతారాలలో అత్యద్భుత అవతారంగా చెప్పగలిగే అవతారం నారసింహావ తారం. సగం మనిషి సగం మృగం ఆకారంలో రూపు దాల్చడం నరసింహావతార ప్రత్యేకం. దుష్ట శిక్షణ శిక్ష రక్షణ సర్వాంత ర్యామిత్వం, భక్తుని మాటను నిజం చేయడం... నమ్మిన బంటును శాప విముక్తుని గావించడం, ఎన్ని నియంత్రణలు, వరాలున్నా వాటిని అధిగమించి భక్తుడు లేక వైరి కోరుకున్న విధంగానే శతృ వధ చేయడం, సూక్ష్మం నుండి స్థూల రూపాన్ని ఏదైనా ధరించడం నరసింహావతారంలో విశిష్టతలు. శ్రీహరి (మనిషి జంతువు కాని) నరసింహ రూపంలో, పగలూ రాత్రిగాని సంధ్యా సమయాన, ఇంటా బయటా గాని గుమ్మంలో, భూమ్యాకాశాలు కాని తన తొడపై, హిరణ్య కశిపుని సంహరించాడు. ప్రహ్లాదుని మాటను యధార్ధం చేసి, బ్రహ్మవరాన్ని గౌరవించి, తన అవతార తత్వాన్ని చాటాడు మహా విష్ణువు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కదిరి, అహోబిలం, యాదగిరి గుట్ట, సింహాచలం, మంగళగిరి, ధర్మపురి, జగ్గయ్యపేట, పాలెం, సింగరాయ కొండ, పెంచల కోన, చీర్యాల తదితరాలే గాక కర్నాటకలో మేల్కొటె, ఉడుపి, సావన దుర్గ, దేవరాయన దుర్గ తదితర నృసింహాలయాలు ప్రఖ్యాతాలు. భక్తుల కోరికలు నెరవేర్చే కల్పతరువులు. నృసింహ ద్వాదశి పవిత్ర దినాన గంగా, సరస్వతి, యమునా, గోదావరి వంటి పవిత్ర నదులలో స్నానాలు ఆచరిస్తారు. సూర్యోదయానికి ముందే లేచి నదుల్లో స్నానాలు చేస్తారు. నదులు అందుబాటులో లేనివారు సరస్సులోనైనా, నదుల దగ్గర కూడా స్నానాలు చేయవచ్చు. అలా చేస్తున్నప్పుడు గంగా దేవి, విష్ణువులను స్మరించుకోవాలి. ఈ రోజు భక్తులు గోవింద ద్వాదశి వ్రతం ఆచరిస్తారు. ఉపవాసాలు కూడా పాటిస్తారు. ఈ రోజున భక్తులు సాయంత్రం విష్ణు దేవాలయాలను సందర్శించి పూజల్లో, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ రోజున విష్ణు నామ స్మరణ, శ్రీ నరసింహ కవచం పఠించడం విశేష ఫలితాలనిస్తుంది. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన నరసింహస్వామిని ఈ రోజున పూజించే వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. ద్వాదశి నాటి గంగాస్నానం పాపాలను నశింపజేస్తుందని పురాణ వచనం. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం, మహిళలు సీతామాత పూజ, విష్ణుపూజ చేయడం వలన సకల సంపదలు చేకూరుతాయి. నృసింహ ద్వాదశి వ్రతమాచరించే భక్తులకు స్వామివారు ధైర్యం, నమ్మకం, భద్రత కల్పిస్తారని విశ్వసిస్తారు. నరసింహస్వామి సంబంధిత శ్లోకాలు రోజంతా చదువుకుంటూ ధ్యానం చేస్తే విశేషంగా లబ్ది పొందుతారు. వ్రతం చేసుకునే వారు వేకువ ఝామునే నిద్రలేవాలి. పారే నదిలో కానీ చెరువులో లేదా బావి వద్ద శిరస్నానం చేయాలి.. ఇలా చేస్తే దేహంశుద్ధి అవడమే కాకుండా పూజపై మనసు లగ్నమవుతుందని పెద్దలు చెబుతారు. నరసింహస్వామి దేవాలయంలో కానీ, ఇంటివద్ద స్వామి వారి పటం పెట్టుకొని వివిధ రకాల పూలు, పండ్లు ఉంచి నరసింహస్వామి శ్లోకాలను భక్తి శ్రద్దలతో చదువుతూ పూజ చేయాలి. స్వామివారిని తులసిమాలతో అలంకరించి, వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించాలి. నరసింహా గాయత్రిని కానీ, శ్రీలక్ష్మి నరసింహ కరావలంబ స్తోత్రం, నరసింహ అష్టోత్తరం, నరసింహ సహస్ర నామాలను గానీ పఠిస్తే చాలామంచిదని పురాణాలు పేర్కొంటున్నాయి. ఉగ్రం వీరం మహావిష్ణుం/ జ్వలంతం సర్వతోముఖం/ నృసింహం భీషణం భద్రం/ మృత్యుమృత్యుం నమామ్యహంఉగ్రం అంటే... నృసింహుడు ఉగ్రమూర్తి. నరసింహుని హుంకారాన్ని విన్నంత మాత్రంలోనే అంతర్గత, బహిర్గత శత్రునాశనం జరుగుతుంది. వీరం అంటే.. సకల కార్యకారణాలకు మూలంగా వున్న శక్తినే వీరం అంటారు. నరసిం హుడు వీరమూర్తి. కనుక సకల కార్యకారణ స్వరూపుడు ఆయనే. మహావిష్ణం అంటే... అన్ని లోకాల్లో అంతటా వుండే నరసింహ తత్వానికి ఈ నామం ప్రతీక. సకల జీవరాశులన్నిటిలోనూ తానే వ్యక్తంగానూ, అవ్యక్తంగానూ పరమాత్మ భాసిస్తాడు. జ్వలంతం అంటే... సకల లోకాల్లో, సర్వాత్మల్లో తన తేజస్సును ప్రకాశింపజేయడం ద్వారా వాటి ప్రకాశానికి కారణమైన తత్త్వమే జ్వలంత శబ్దానికి అర్థం. సర్వతోముఖం అంటే... ఇంద్రియ సహాయం లేకుండా సకల విశ్వాన్ని చూడగల పరమాత్మ తత్త్వమే సర్వతోముఖత్వం. నృసింహం అంటే.. సకల జీవుల్లో సింహం చాలా శ్రేష్ఠమైనది. అందుకనే పరమాత్మ లోకాలను ఉద్ధరించ డానికి శ్రేష్టమైన సింహాకృతి ప్రధానంగా నరసింహుడుగా ఆవిర్భవించాడు. భీషణం అంటే... నరసింహుని శాసనశక్తి ప్రతీక భీషణత్వం. అత్యంత భయంకరమైన రూపం ఇది. భద్రం అంటే.. భయాన్ని కలిగించే భీషణుడైన పరమాత్మే ఆ భయాన్ని పోగొట్టి అభయాన్ని కూడా ఇస్తాడు. ఇదే భద్రత్వం. మృత్యుమృత్యుం అంటే.. స్మరణ మాత్రం చేత అప మృత్యువును దూరం చేసేవాడు. మృత్యువుకే మృత్యువైన వాడు నరసింహుడు మాత్రమే. మృత్యువును కలిగించేదీ, మృత్యువును తొలగించేది కూడా ఆ స్వామి అనుగ్రహమే. ఓం నమో నృసింహాయ నమః అని 108 సార్లు స్వామి వారిని ధ్యానిం చినా విశేష ఫలితం లభిస్తుంది. అలాగే ఈ రోజున నరసింహ – స్వామి వారి దేవాలయాలను దర్శిస్తే వారి కృపకు పాత్రులవుతారు.

# పెన్సిలిన్ ఆవిష్కర్త ఫ్లెమింగ్

వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. వైద్య శాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే వెంటనే స్ఫురించే పేరు అలెగ్జాండర్ ఫ్లెమిం గ్. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్తే అలగ్జాండర్ ఫ్లెమింగ్. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాంటీ బయాటిక్. వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయట పడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగు తోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహు మతిని పొందారు. సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగస్టు 6, 1881 – మార్చి 11, 1955) స్కాట్లాండుకు చెందిన జీవ శాస్త్ర వేత్త, వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజై ములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీ బయోటిక్ పెన్సిలిన్ ఆయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ కనుగొన్నందుకు ఆయన 1945లో హెవర్డ్ ఫ్లోరే, ఎర్నెస్ట్ బోరిస్ చైన్ లతో కలిసి వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నాడు. బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశారు. స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న రైతు కుటుంబంలో పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొన సాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవారు. మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906 లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918 లో మళ్ళీ సెయింట్ మేరీ మెడికల్ కాలేజీకి చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్స లు చేసే బృందానికి నాయకత్వం వహించారు. గాయాలకు సూక్ష్మ జీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధా నంతరం బ్యాక్టీరియాపై పరిశోధన లు చేయసాగారు. లండన్ లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్‌లోని ప్రయోగశాలలోని ఇన్‌క్యులేషన్ విభాగంలో ఫ్లెమింగ్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌తో ప్రయోగాలు చేశారు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొర పాటు జరిగింది.

ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించా యి. అంటే ఆ బూజులో సూక్ష్మ జీవులను చంపే పదార్థమేదో ఉందని తెలుసు కున్నారు. దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధ నలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయ గలిగారు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారు. దాన్ని 1928లో కనిపెట్ట గా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్స రాలు పట్టింది. దీంతో యాంటీ బయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది. ప్రచురించిన నివేదికలలో ఫ్లెమింగ్ ఇలా అంటారు: ఒకరు కొన్నిసార్లు తాను వెతకని దాన్ని కనుగొంటారు. నేను సెప్టెంబర్ 28, 1928 న తెల్లవారు జామున మేల్కొన్న పుడు, ప్రపంచం లోని మొట్ట మొదటి యాంటీ బయాటిక్ లేదా బ్యాక్టీరియా కిల్లర్‌ను కనుగొనడం ద్వారా ఔషధం మొత్తాన్ని విప్లవా త్మకంగా మార్చాలని నేను ఖచ్చితంగా అనుకోలేదు. కానీ నేను సరిగ్గా అదే చేశానని అనుకుంటు న్నాను. 1942 లో యునైటెడ్ స్టేట్స్‌లో స్ట్రెప్టోకోకల్ సెప్టిసిమియాకు మొదటి రోగికి విజయ వంతంగా చికిత్స అందించబడింది. రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుల మరణాలు మరియు విచ్ఛేదనం సంఖ్యను తగ్గించడానికి పెన్సిలిన్ సహాయ పడింది.

రికార్డుల ప్రకారం, 1943 మొదటి ఐదు నెలల్లో 400 మిలియన్ యూనిట్ల పెన్సిలిన్ మాత్రమే అందుబాటులో ఉన్నా యి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, అమెరికా కంపెనీలు నెలకు 650 బిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాయి. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలజిస్ట్) కాగా, ఆయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923 ), అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928 ) ' ముఖ్యమైనవి. 1945లో వైద్య శాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హెవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్ర వేత్తలకు కూడా ఇచ్చారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ముధోల్, మార్చ్10, (వుదయం ప్రతినిధి) ముధోల్ మండలంలోని తరోడ గ్రామం మాజీ సర్పంచ్ సాయ గౌడ్ కుటుంబాన్ని ముధోల్ మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ముధోల్ మహాలక్ష్మి గల్లీ కి చెందిన మున్నూరు కాపు తాలూకా అధ్యక్షుడు రోళ్ల రమేష్ మాతృ మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ముధోల్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ శంకర్ చంద్రే, యూత్ అధ్యక్షుడు దొడ్డు ప్రసాద్, నాయకులు,ముత్యం రెడ్డి, రాంచదర్ రెడ్డి,కిషన్ పతంగే,ప్రేమ్ నాథ్ రెడ్డి,అజీజ్,దిగంబర్, లక్ష్మన్, చంద్రకాంత్ నగేష్,తదితరులున్నారు.

# మహిళా సాధికారతకు కృషి చేద్దాం ..

**..మానవాళిని కాపాడుకుందాం**

**...ఓయూ పరిశోధక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్**



ముధోల్, మార్చ్ 10(వుదయం ప్రతినిధి ):మహిళ దినోత్సవ వేడుకల్లో సందర్భంగా మహిళల సాధికారకు కృషి చేస్తూ సమస్త మానవాళిని కాపాడుకోవాలని ఓయూ పరిశోధక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాలు కొనసాగిస్తూ మహిళల సాధికారతకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ఓయూ పరిశోధక విద్యార్థి పాలడుగు శ్రీనివాస్ ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ మరియు ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్ ప్రసంగిస్తూ సమస్త మానవాళికి మహిళలు దిక్సూచి లాంటివారని వారి సాధికారతకు మనమందరం కృషి చేయాలని పేర్కొన్నారు.

**భూతగాదాల విషయంలో తల్లిని హత్య చేసిన కుమారుడు..**

**నిందితుడు అజయ్ ను ఎల్కతుర్తి పోలీసులు సోమవారం రోజున అరెస్ట్ చేశారు.**



ఎల్కతుర్తి మార్చి 10(వుదయం ప్రతి నిధి)
ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో గత శుక్రవారం రాత్రి కన్న కొడుకే దారుణంగా గొడ్డలి తో నరికి చంపాడు.
మృతురాలి చిన్న కొడుకు విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందుతుండైన అజయ్ కోతుల నడుమ గ్రామం వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఎదురుపడడంతో అదుపులోకి తీసుకున్నారు.నేడు కోర్టులో హాజరు పరుస్తామని సిఐ పులి రమేష్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మాట్లాడుతూ ఎవరైనా భూతగాదాల విషయంలో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని,గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలి కానీ చట్టాన్ని అతిక్రమించి క్రిమినల్స్ గా మారవద్దని సిఐ కోరారు.ఈ కార్యక్రమంలో సిఐ పులి రవేష్,ఎస్ఐ ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ మల్లేషం,కానిస్టేబుల్స్ నిరంజన్,గణేష్, భక్కయ్య,రాజయ్య,హెూమ్ గార్డ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జైనథ్, తలమడుగులో 42.3 ఉష్ణోగ్రతలు నమోదు

బోథ్, మార్చి10(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జైనథ్, తలమడుగు మండలాల్లో ఎండ దంచి కొడుతోంది. వేసవి కాలంలో భాగంగా సోమవారం 42.3 డిగ్రీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజురోజుకు ఎండ విపరీతంగా పెరుగుతున్నందున హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు సూచనలు జారీ చేసింది. రానున్న మూడు రోజులలో ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది.

# కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అయిజ తహసీల్దార్ ఎన్ జ్యోతి





అలంపూర్ మార్చి 10 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే విజయుడు ఆదేశాల మేరకు సోమవారం అయిజ మండల తహసీల్దార్ జ్యోతి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ 123 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిలాల రంగారెడ్డీ, అయిజ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉండేకారి మల్లయ్య, అర్ ఐ.రజినికాంత్ రేడ్డి, సీనియార్ అసిస్టెంట్ భరత్, జూనియర్ అసిస్టెంట్ గోవిందు, బి అర్ యస్ పార్టి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి









నల్గొండ మార్చి 10(వుదయం ప్రతినిధి): విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు. ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బి సి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు, అడవిదేవులపల్లి, షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ,ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద, ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వెనుకబడిన పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల ప్రతిష్ఠ



పెద్దపల్లి జిల్లా: మార్చి 10 (వుదయం): ప్రతినిధి: "డాక్టర్ అనారోగ్యం బారిన పడినవారిని చూస్తే తనకు పని లభిస్తుందని భావిస్తాడు. న్యాయవాది ప్రజలు వివాదాల్లో చిక్కుకుంటే తన వృత్తికి అవసరమని ఊహిస్తాడు. పోలీస్ నేరాలు జరుగుతూనే ఉండాలని భావిస్తాడు. రాజకీయ నాయకుడు ప్రజలు అజ్ఞానంలోనే కొనసాగాలని ఆశిస్తాడు. యాక్టర్ ప్రేక్షకులు సినిమా మత్తులో మునిగితేనే సంతోషిస్తాడు. కానీ ఉపాధ్యాయుడికి మాత్రం విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలని, మట్టిని మాణిక్యంలో మార్చాలని మాత్రమే ఆకాంక్ష ఉంటుంది" అని ఎఫ్ఎల్ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎన్. రవి పేర్కొన్నారు.తెలుగు, ఆంగ్లం, గణితాంశాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సునీతతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన 1 నుంచి 5 తరగతుల విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. వారికి తెలుగు, ఆంగ్లం పాఠ్యపుస్తకాలను చదివించి, గణితంలో చతుర్విధ ప్రక్రియలను ప్రాయోగికంగా చేయించేందుకు ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి, వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించి, కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు.ఊషన్నపల్లి పాఠశాల విద్యార్థులు మంచి ప్రగతి సాధిస్తున్నప్పటికీ, మరింత మెరుగుపడేందుకు కృషి చేయాలని సూచించారు.



ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 3వ తరగతి తెలుగు మోడల్ లెసన్ బోధించారు. శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత పాఠశాల రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేసి, పిల్లల సాధనా పుస్తకాలను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత, సురేష్ కుమార్, శ్రీవాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి ఉద్యమ కారిణి సావిత్రి భాయి పూలే.

## ఏ. వై .ఎస్.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య.



మార్చి 10 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.ఆనాటి కాలంలో ఎవరికి ఏమి తెలియని వారికి విద్య ద్వారా అందరినీ చైతన్య వంతులను చేయాలని ముందుగా స్త్రీల విద్యాభివృద్ధికి మరియు వారి హక్కుల కోసం ఎంతో కృషి చేసిన తొలి ఉద్యమ కారిని సావిత్రి భాయి ఫూలే అని లితెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ పూర్వ కాలంలో ప్రజలు అమాయకత్వం తో బానీసలుగా బ్రతుకులు బ్రతుకుతున్న వారిని చూసి విద్య ద్వారా చైతన్య వంతులను చేయాలని పట్టుదలతో మొదటి పాఠశాలను ఏర్పాటు చేసి స్త్రీల తో పాటు ప్రజలందరికి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. మహిళల తో పాటు ప్రజల హక్కుల కోసం ఎదురించి అలుపెరుగని పోరాటం చేసిన ఉద్రమ కారిని సావిత్రి భాయి ఫూలే అని తెలిపారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిందని తెలిపారు. ఆమె చేసిన సేవలు మరువలేనివని స్త్రీలతో పాటు ప్రజలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు సరిగొమ్ముల రాజేందర్ పాముకుంట్ల చందర్ శీలపాక ప్రణిత్ దాసారపు సాంబయ్య మహిళలు పాల్గొన్నారు.

# ప్రణయ్ పరువు హత్య కేసులో... కోర్టు సంచలన తీర్పు...!

**సూపారి కిల్లర్ సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగిలిన వారికి జీవిత ఖైదు**

**దాదాపు ఆరేళ్ల విచారణ తర్వాత తీర్పు వెలువరించిన జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కోర్టు**






నల్లగొండ,మార్చి 10, (వుదయం ప్రతినిధి): రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తిరుమల ప్రణయ్ పరువు హత్య కేసు లో దాదాపు ఆరేళ్ల సుధీర్ఘ విచారణ తర్వాత సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా రెండవ అదనపు కోర్ట్ సంచలన తీర్పును వెలువరించింది. తన కూతురు అమృత వర్షిని కులాంతర వివాహం చేసుకుందన్న అక్కసుతో తిరునగరు మారుతీ రావు దళితకులానికి చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ ను భారీ ఎత్తున సుపారీ ఇచ్చి 2018, సెప్టెంబర్ 14న దారుణంగా హత్య చేయించాడు. ఈ కేసు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మృతుని తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అప్పటి జిల్లా ఎస్పీ ఏ.వి. రంగనాథ్, డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటిష్టమైన విచారణ చేపట్టి కీలక సాక్ష్యాలను సేకరించి 1600 పేజీలతో 2019 జూన్ 12న కోర్టుకు చార్జి షీట్ సమర్పించారు. ఏడేళ్ల కాలంలో దాదాపు 78 మంది ని విచారించిన కోర్టు తుది తీర్పును రిజర్వ్ చేసింది. కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే 2020 మార్చి లో ఏ 1 ముద్దాయిగా ఉన్న మారుతీరావు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం నాటి తీర్పు వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. ఈ హత్య కేసులో ఎ 2గా వున్న బీహార్ కు చెందిన సుపారి కిల్లర్ సుభాష్ శర్మకు మరణ శిక్ష,మిగతా ఆరుగురు ఏ3 మహమ్మద్ అస్గర్ అలీ, ఏ4 మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ5 మహమ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్, ఏ 7 సముద్రాల శివ, ఏ 8 యం.ఏ నిజాం లకు జీవిత ఖైదు విధించడం జరిగింద న్నారు.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, డిఎస్పీ పి.శ్రీనివాస్, ఎస్సై బి.సుధీర్ కుమార్, ప్రస్తుత ప్రస్తుత డిఎస్పి కే. రాజశేఖర్ రాజు,పి ఎన్ డి ప్రసాద్, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ ఏ.సైదిరెడ్డి, సి డి ఓ వీరస్వామి, ఏ.యస్.ఐ మధుసూధన్, లైజన్ అధికారులు,పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన ఏకు శంకర్ మాదిగ



హనుమకొండ, మార్చి 10(వుదయం జిల్లా ప్రతినిధి) : మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ నియమకాలు నిలిపివేయాలనీ పేర్కొన్నారు.త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ... రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి వ పెండల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్ మాదిగ ఉపాధ్యక్షులు కొమ్ముల చిరంజీవి చిలువేరు నరేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి హనుమకొండ విజయ్ కుమార్ మాదిగ కామరెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రాజశేఖర్ మాదిగ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల కృష్ణ మాదిగ పోచారం గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మడి సురేంద్ర మాదిగ మల్లక్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మంగళపల్లి రాజు మాదిగ వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరుభాను మాదిగ మాదిగ యువసేన మండల కన్వీనర్ పాల్గొన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమెల్యే మెచ్చా

మార్చి 10 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్,పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.ముందుగా దమ్మపేట మండల కేంద్రంలో అత్తులూరి పాపారావు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం రంగు గాంధీ, కోడలు, బిగ్ టీవీ వినోద్ సోదరి, రంగు కోకిల,ఇటీవలే కరెంట్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.
అనంతరం అప్పారావుపేట(గ్రామం)లో బుద్దా వెంకన్న ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు



దారా యుగంధర్,మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జున రావు,అబ్దుల్ జిన్నా,ఉయ్యాల లక్ష్మి నారాయణ,విష్ణు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## తహసీల్దార్ దిలీప్ కుమార్



లక్షెట్టిపేట, మార్చి 10 (వుదయం ప్రతినిధి): ప్రజావాణి గొప్ప కార్యక్రమమని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం ప్రజావాణిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి పలు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజలకు భూసమస్యలతో పాటు ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే తక్షణమేఆ దరకాస్తును సంబంధిత అధికారిచే పరిశీలించి సమస్య పరిస్కారం చేయడం జరుగుతుందన్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎంపీడీవో సరోజ, ఎస్సై సతీష్, ఏవో శ్రీకాంత్, ఎంపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్గొండ మార్చి 10(వుదయం ప్రతినిధి): నల్లగొండ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్, చలివేంద్రం ను సోమవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రారంభించారు. ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలియజేసారు. జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసు మరియు హోం గార్డ్ కుటుంబాల సంక్షేమం కొరకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది జీవనోపాధిని కల్పిస్తున్నామన్నారు. ప్రజలందరూ కూడా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్,ఆర్ .యస్.ఐ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి గుణపాఠం కావాలి...!

- ఈ తీర్పుతో చట్టం, న్యాయం అనేది ఉందని మరోసారి రుజువైంది....
- ఈ రకమైన హత్యలకు పాల్పడటం విచారకరం...
- ఈ తీర్పుతో అయినా పరువు హత్యలు ఆగిపోవాలి...
- నేరం నిరూపణ లో పోలీసుల పాత్ర అభినందనీయం....
- ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి





నల్గొండ మార్చి 10,(వుదయం ప్రతినిధి): రెండు తెలుగు రాష్ట్రాల్లో పరువు హత్యగా సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో సోమవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా రెండవ అదనపు కోర్టు తీర్పు వెలువరించింది. దాదాపు ఆరు సంవత్సరాల పైగా నిరీక్షణ తర్వాత విలువడై తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ రేపింది. ఈ తీర్పులు ఏ1 ముద్దాయి మారుతీ రావు 2020లో ఆత్మహత్యకు చేసుకోగా, ఎ2,గా ఉన్న సుపారి హంతకుడు బీహార్ కు చెందిన సుభాష్ శర్మకు ఉరిశిక్ష, ఎ3 అజ్గర్ అలీ, ఏ4 అబ్దుల్ బారి, ఏ 5 అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్, ఏ 7 శివ, ఏ 8 నిజాం లకు యావ జీవ కరగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువడించారు. ఈ సందర్భంగా ప్రణయ్ తండ్రి పెరుమళ్ళ బాలస్వామి , తల్లి పుష్పలత, సోదరుడు అజయ్ లు ప్రణయ్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ తీర్పు తో తాము తృప్తి చెందామని,దేశంలో ఇంకా చట్టం, న్యాయం బ్రతికే ఉందని మరోసారి రుజువైందన్నారు. కులం మతం పేరుతో పరువు హత్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు. సమస్య ఏదైనా చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సరిపోతుందని, ఇలా పాశవిక హత్యలకు పాల్పడటం విచారకరమన్నారు. ప్రణయ్ హత్యతో చాలా కోల్పోయామన్నారు. ప్రేమించి పెళ్లాడిన అమృతకు భర్త లేదని, అండగా ఉంటాడనుకున్న ఎదిగిన కొడుకు తమకు లేదని, తమ మనవడికి నాన్న లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రణయ్ హత్య తర్వాత ఇలాంటివి జరగకూడదని జస్టిస్ ఫర్ ప్రణయ్ అంటూ పోరాటం చేశామన్నారు. అయినా కానీ పరువు హత్యలు ఆగలేదని, ఈ తీర్పుతో అయినా పరువుహత్యలకు పాల్పడే వారికి కనువిప్పు కలగాలని కోరారు. శిక్ష పడిన నిందితుల కుటుంబాలు కూడా బాధపడుతుంటాయి, ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.

మొదటి నుంచి కేసును పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారించి 1600 పేజీల ఛార్జ్ షీట్ తో పక్కా రుజువులను కోర్టుకు సమర్పించిన అప్పటి ఎస్ పి ఎ. వి.రంగనాథ్, డిఎస్పి శ్రీనివాస్ కు, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా న్యాయవాదిగా వ్యవహరించి, వాదనలు వినిపించిన దర్శనం నరసింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పుతో సంతోషంగా ఉందా అని అందరూ అడుగుతున్నారని, నాది సంతోషం కాదు బాధని అన్నారు. ఈ బాధను ఎవరు తీర్చలేరు అన్నారు. తనకు ఎవరిమీద కోపం లేదని, చంపుకోవటం కరెక్ట్ కాదని అన్నారు. ఇలాంటి హత్యలకు ఇకనైనా పులిస్టాప్ పడితే తన కుమారుడి ఆత్మశాంతిస్తుందన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు..



పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి): నేటి తరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోనీ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి కోసం వారి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిని అన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులుగా సేవలందించి మహిళలకు చదువుకవాలని వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయురాలు అని కొనియాడారు ఎన్ని అవమానాలకు గురైన ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ మహిళల విద్యాభివృద్ధి కోసం పోరాటం చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారుని ఉపాధ్యాయురాలు అని అన్నారు నేటితరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల కోసం ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్,
సాయి కిరణ్ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి కొగిల సాయి తేజ లిటిల్ ఫ్లవర్ స్కూల్ డైరెక్టర్స్ కరుణాకర్ నాగరాజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిఏపి రాష్ట్ర కోశాధికారిగా "రంగు ముత్యంరాజు" ఎన్నిక



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చ్ 10, (వుదయం ప్రతినిధి):అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కోశాధికారిగా శాలిగౌరారం మండలం, ఊట్కూరు గ్రామానికి చెందిన "రంగు ముత్యంరాజు" గురుస్వామి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు టివి పుల్లంరాజు ప్రకటించారు.రంగు ముత్యం రాజు గురుస్వామి ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యత నిర్వహిస్తున్నారు. ముత్యంరాజు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ స్థాపించిన నాటినుండి సంస్థ లో పనిచేస్తూ మొదట బ్రాంచ్ అధ్యక్షులు గా, జిల్లా పి ఆర్ ఓ గా, జిల్లా అధ్యక్షులు గా పనిచేశారు. సూర్యాపేట జిల్లాలో పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ధర్మాప్రచార సభ యొక్క ప్రతిష్ట ను ఇనుమడింప చేస్తున్నారు. అయన సేవలను గుర్తించిన జాతీయ అధ్యక్షులు, అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి బేతి తీర్మల్ రావు, టి వి పుల్లంరాజు,సిరిశెట్టి రాజేష్ గౌడ్ లు రాష్ట్ర కోశాధికారి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను అందరి సహకారంతో పనిచేసి సంస్థ అభివృద్ధి కీ పాటు పడుతమన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన మాస్టి 45-ఎస్సీ సంఘం నాయకులు



ఎద్దపల్లి జిల్లా:, మార్చి 10:(వుదయం) ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మండల తహసీల్దార్ జగదీశ్వరరావుకు తెలంగాణ రాష్ట్ర మాస్టి 45-ఎస్సీ కులాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దంతనపల్లి చిన్న స్వామి, జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య వినతిపత్రం అందజేశారు.
గతంలో భూములేని పేద మాస్టి కులస్తులకు భూములు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు వినతిపత్రం సమర్పించగా, అప్పటి ఎమ్మార్వో జావీద్ పాషా విచారణ జరిపి తారుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 425లో అర్హులకు భూమి పత్రాలు అందజేశారు. అయితే, ఇప్పటివరకు భూ పంపిణీ జరుగలేదని నాయకులు పేర్కొన్నారు.
ఈ విషయంపై పలు మార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎటువంటి స్పందన లేకపోవడంతో సంబంధిత అధికారులం వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టి కులస్తులు పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు



కోదాడ టౌన్ మార్చి 10(వుదయం) కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బండపాలెం లో శ్రీ దేవల్ బాలాజీ వేంకటేశ్వర దేవాలయంలో నేటి నుండి 16 వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు దేవాలయ చైర్మన్ ముడుంబై వేణుగోపాలచార్యులు తెలిపారు. నేడు
విష్వక్సేన ఆరాధన,ధ్వజారోహణము తో ప్రారంభమై 12 గరుడ ప్రసాదము 14 వ తేదీ శుక్రవారము రాత్రి 8గంటలకు ఎదుర్కోళ్ళు 9గంటలకు శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం, 15 వ తేదీన 7గంటలకు గరుడ సేవ,16 వ తేదీ మహా పూర్ణాహుతి,చక్రతీర్థం, ధ్వజావరోహణం,శ్రీ పుష్పయాగం,సప్తావరణం,పవళింపు సేవతో ఉత్సవ పరిసమాప్తి జరగునని తెలిపారు. భక్తమహాశయులెల్లరు. పెరుమాండ్లను సేవించి తరించగలరనీ. అర్చకులు ముడుంబై రామలక్ష్మణ ఆచార్యులు తెలుపారు. ఈ కార్యక్రమం లో సహాయ అర్చకులు ముడుంబై లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న నామస్మరణతో మారుమోగిన కొమురవెల్లి ఆలయం

సిద్దిపేట, మార్చి10(వుదయం ప్రతినిధి): సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ మల్లన్న నామస్మరణతో మారుమోగింది. ఆలయంలోని గంగిరేణు చెట్టువద్ద పట్నాలు వేసి, ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. కొండపైన ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్



మెదక్, ( 2025 మార్చ్ 10 వుదయం ప్రతినిధి : మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి(60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం.!

### వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ, మార్చి 10(వుదయం జిల్లా ప్రతినిధి) : నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24 X 7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ర a నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు.

అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



జన్నారం, మార్చ్ 10(వుదయం విలేఖరి) ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎస్ఐ రాజ వర్ధన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సమస్యల వినతులను పోలీస్, రెవెన్యూ అధికారులు కలిసి ప్రజల నుండి స్వీకరించారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు.!

### – హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 10(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 114 వినతులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లకు అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతులు అందజేసిన ప్రజలు జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## యువకుడు మృతదేహం కలకలం

ఆదిలాబాద్, మార్చి10(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. చెరువులో ఓ గొనె సంచిలో యువకుడు మృతదేహాన్ని సోమవారం స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులు సమాచారం అందజేయడంతో ఘటన స్థలానికి చెరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలంచారు.
మృతుడు పర్వేజ్ గా గుర్తించారు. కాగా అతడిని ఎవరైనా కొట్టి చంపారా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో ధర్యాప్తు చేపట్టారు.

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలే వర్ధంతి

జడ్చర్ల, మార్చి10(వుదయం ప్రతినిధి): చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సావిత్రి బాయి పూలే, జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు, బీసీ జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్, మార్చి10(వుదయం ప్రతినిధి): శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మామడ మండలం పొన్కల్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ రాజగోపురం, సుదర్శన చక్ర ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంను దర్శించున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుదారుల ఆవేదన

జనగామ, మార్చి10(వుదయం ప్రతినిధి): వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమంలో చాలా రోజుల నుండి ఫిర్యాదులు చేస్తున్న కూడా పట్టించుకోవట్లేదు అంటూ సోమవారం ఫిర్యాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ, ఫిర్యాదులు చేస్తున్న ఫిర్యాదారుల సమస్యలపై స్పందించి అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దొంగతనం కేసులో 4 అరెస్టు

**రూ.6లక్షల 22 వేల ఇత్తడి స్వాధీనం**



బెల్లంపల్లి, మార్చి10 (వుదయం ప్రతినిధి) దొంగతనం కేసులో రూ 6లక్షల 22వేల ఇత్తడిని స్వాధీనం చేసుకున్నట్లు తాండూరు సిఐ కుమారస్వామి పేర్కొన్నారు. తాండూరు సర్కిల్ కార్యాలయంలో మాదారం ఎస్ సౌజన్య తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 8 జనవరి 2025 రోజున మందమార్రి కి చెందిన మోతే రాజయ్య, మోతే నర్సయ్య, మోతే తిరుపతి, మధు నలుగురు మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్బాపూర్ సింగరేణి స్టార్ రూమ్ వెనకాల ఉన్న గది పైకప్పు రేకు తొలగించి అందులో ఉన్న ఇత్తడి సామగ్రిని దొంగించారు. సింగరేణి అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఉదయం నయారా ఫిల్లింగ్ స్టేషన్ వద్ద వాహనతనిఖీలు చేయగా అనుమానాస్పదంగా నలుగురు వ్యక్తులు కనిపించగా వారిని విచారణ చేయగా వారి వద్ద సుమారు రూ 6లక్షల 22 వేల విలువగల ఇత్తడి లభించడం తో పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా సింగరేణి స్టోర్లో దొంగతనం చేసినట్లు నేరం ఒప్పుకోగా నలుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ తెలిపారు.

# పోలీసు వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సమర్థవంతంగా పనిచేయండి



ఎస్పి కిరణ్ ఖరే జయశంకర్ భూపాలపల్లి మార్చి 10(వుదయం ప్రతినిధి) పోలీస్ వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సేవలు అందించేందుకు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దివాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది ఫిర్యాదుదారుల పిటిషన్ లను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని, వారితో స్నేహభావంతో మెలుగుతూ వారి పిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, సంఘవ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పోలీసులకు తెలుపాలని పేర్కొన్నారు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి రూ. 11,000 కోట్ల రూపాయలు కేటాయించడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం



మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి సంగెం మార్చి 10 వుదయం ప్రతినిధి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి 11వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రలోనే చారిత్రకమైనదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం 55 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు కానున్న సమకృత గురుకులాల నిర్మాణం కోసం ఒక్కో స్కూల్ కి రూ. 200 కోట్లు చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది, దానికి పరకాల నియోజకవర్గం తరపున శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చోరువతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి పరకాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు రూ. 200 కోట్లు కేటాయించిన సందర్భంగా సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి 11,000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ చరిత్ర మైందనదని అన్నారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన సామాన్య మధ్య జరగదు పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించడం వల్ల బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు, ప్రైవేటు విద్యాసంస్థల్లో లక్షలకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించలేని వారికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు, కందగట్ల నరహరి, మండల అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా, బీసీ సెల్ అధ్యక్షులు గోవతి రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పల కవిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విలసాగరం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, మాజీ జడ్పీటీసీ వీరమ్మ, కుంటపల్లి గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సదరం సారంగపాణి, సదరం చంద్రమౌళి, మెట్టుపల్లి బాబు, కాగితాల జగన్నాధచారి, కావటి వెంకటయ్య, పేర్ల రాజు, మునుకుంట్ల మోహన్, నల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం

- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
- పరకాలను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యం
- పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్



హనుమకొండ, మార్చి 10(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం రోజున పట్టణంలోని బస్టాండ్ కూడలిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కుల మతాలకతీతంగా నాణ్యమైన విద్యను అందించడానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు 15 నెలల కాలంలోనే 200 కోట్లు తీసుకొచ్చి పరకాల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు మరియు పరికల్ టు ఎర్రగట్టుగుట్ట రోడ్డు కూడా ఫోర్ లైన్స్ గా నిధులు తీసుకొచ్చి పరకాల ను అభివృద్ధి చేసే దిశలో వారు ముందడుగు వేస్తున్నారని ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వారు కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మరియు వారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, రూరల్ పరకాల మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి. సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ, కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగురేశ్వర్ రావు పంచాగిరి జయమ్మ రామ్మూర్తి రంజాన్ అలీ పబ్బ శ్రీనివాస్ అల్లం రఘునారాయణ దాసరి బిక్షపతి మడికొండ సంపత్ సదానందం గౌడ్ పసుల రమేష్ రఘుపతి గౌడ్ ఈర్ల చిన్ని తోట రవి %స్త్ర%. సదన్ కుమార్ వెంకటస్వామి దావు పరమేశ్వర్ దర్శన వేదం ఎండి షఫీ యాకుబ్ పాషా ఎండి షబీర్ మంద శ్యామ్ సుమన్ సాల్మన్ శ్రీధర్ అనిల్ నాగరాజు మోహన్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ.1 లక్ష విరాళం..



కాంగ్రెస్ యువ నాయకుడు హరి కిషన్ నాయక్ వెల్దండ మార్చి 10 (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ శివాల యాలకు రంగులు వేయ డానికి సోమవారం కాంగ్రెస్ యువనా యకుడు మూడవత్ హరి కిషన్ నాయక్ రూ. 1,00116 వేల రూపాయ లను విరాళంగా ఆలయ నిర్వహ కులకు,గ్రామ స్తులకు అందజేశారు. ఈ సందర్భం గా హరికిషన్ నాయక్ మాట్లాడారు.. భవిష్యత్తు లో కూడా ఆల య అభివృద్ధి కోసం తన వంతు గా తోడ్పాటు అందిస్తానని అన్నారు. అనంతరం హరి కిషన్ నాయక్ ను ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రౌతు బాల కిష్టయ్య గౌడ్ యాదయ్య పర్వతాలు వడ్ల యాద య్య గూళ్ళ జంగయ్య కొంగల్ల జంగ య్య రౌతు రాజన్న గౌడ్ దుబ్బ వెంకటయ్య మల్లేష్ ముదిరాజ్ రమేష్ ముది రాజ్ పడకంటి వెంకటేష్ చంద్ర శేఖర్ సురేష్ రెడ్డి శివశంకర్ వంశీకృష్ణ శ్రీశైలం సుభాష్ గౌడ్ తదిత రులు పాల్గొ న్నారు.

# ఆర్థిక సాయం అందిద్దాం.. కుటుంబానికి అండగా నిలుద్దాం..



పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం కౌటం బిక్షపతి ముదిరాజ్ చేప వేట కోసం వెళ్లి చెరువులో చేపలు పట్టే క్రమంలో వల చుట్టుకొని చనిపోయాడు. కౌటం బిక్షపతి తల్లిదండ్రులు కూడా చనిపోవడంతో కన్నీటి పర్యంతంలో ఆ కుటుంబం, వీరిది నిరుపేద కుటుంబం, రేక్కాడితే గాని డొక్కడని కుటుంబం వారిది,ఆ గృహిణికి, కుమారులకు పెద్దదిక్కులను కోల్పోయి దీన స్థితిలో వీరి కుటుంబం ఉంది. ఈ కుటుంబం గుడిసెలో ఉంటూ,ఆ కుమారుల బంగారు భవిష్యత్తు ఎలా ఉంటుందో అని ఆ తల్లి కన్నీటి పర్యంతం అవుతుంది. ఈ కుటుంబానికి భరోస కల్పించి ఆర్థిక సాయం అందజేసి ముదిరాజులందరం అండదండగా నిలుద్దాం.. నిరుపేద మన ముదిరాజ్ కుటుంబానికి చేయూత అందిద్దాం..ఈ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి దాతలు భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ ఫోన్, గూగుల్ పే నెంబర్ 8008922956 కు సాయం అందజేయగలరని కోరుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి మార్చి 10(వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులకు సూచించారు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అదనపు కలెక్టర్ స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాల సమస్యలను పరిష్కరించుకోవాలి



బెల్లంపల్లి, మార్చి10 (వుదయం ప్రతినిధి) తాండూరు మండల పరిధిలోని భూతగాదాల సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్ఐ ఏజజోద్దీన్ తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూతగాదాల సమస్యల పరిష్కార కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, మాదారం ఎస్ఐ సౌజన్య తో కలిసి అర్జీలు స్వీకరించారు. నెలలో 2, 4 వ సోమవారాల్లో అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, సోమవారం భూ సమస్యలపై రెండు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 15 రోజుల్లోపు సమస్యను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



వెల్దండ మార్చి 10 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన,సింగరాజు లక్ష్మమ్మ ఆరోగ్యంతో సోమవారం మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతురాలు లక్ష్మమ్మకు పూలమాలలు వేసి నివాళులర్పించరు ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు కార్యక్రమంలో కిష్టాలు, మారేపల్లి శ్రీను,రేవల్లి రాజు, అన్యపుకృష్ణ ,తోపాటు తదితరులు ఉన్నారు

# కార్మికుల మూడవ మహాసభను విజయవంతం చేయండి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 10(వుదయం ప్రతినిధి) ఈనెల 17న జయశంకర్ జిల్లా కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మికుల సంఘం మూడవ మహాసభ విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కుదుదుల వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులు సంఘం కార్యాలయంలో తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి 1996 లో ఆనాటి కేంద్ర మంత్రి ఇంద్రజిత్తు గుప్తా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి చతుర మిశ్రా ఆధ్వర్యంలో భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. పవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి అమలు చేస్తున్న ప్రమాద సహజ మరణం శాశ్వత పాక్షిక అంగవైకల్యం పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్లు ఇచ్చి బాధ్యతనుండి తప్పించుకోవాలని చూస్తుందని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు యధావిధిగా కొనసాగేలా కృషి చేశారని అన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణాలకు పదిలక్షలు, సహజ మరణానికి, అంగవైకల్యానికి ఐదు లక్షలు,వివాహ, ప్రసూతి కానుకలుగా లక్ష రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బండారి లావణ్య, లక్ష్మీరాజ్యం, గోనె రవి, రాముడు సదానందం, కామెడీ మల్లన్న, కాగిత పద్మ, కార్మికులు బల్ల శ్రావణ్, పోతుల సదయ్య, అయిలి సాంబ మూర్తి, సమ్మయ్య ఉదరి గట్టయ్య, జోడు శేఖర్, అనిల్, రాజు, రాకేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సిల్వాసా, దాద్రా అండ్ నగర్ 450 పడకల సామర్థ్యం గల నమో ఆసుపత్రి తొలి దశను ప్రారంభించారు



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సిల్వాసా, దాద్రా అండ్ నగర్ 450 పడకల సామర్థ్యం గల నమో ఆసుపత్రి తొలి దశను ప్రారంభించారు సిల్వాసా – 2025 మార్చి 10: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సిల్వాసా, దాద్రా అండ్ నగర్ 450 పడకల సామర్థ్యం గల నామో ఆసుపత్రి తొలి దశను ప్రారంభించారు. రూ. 460 కోట్ల వ్యయంతో నిర్మించబడిన ఈ ఆధునిక వైద్యసేవల సౌకర్యం ఆ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు రూపొందించబడింది. అలాగే, ప్రధానమంత్రి రూ. 2,500 కోట్ల విలువైన పలు ప్రజాహిత సంక్షేమ ప్రాజెక్టులను, కొత్త ఆసుపత్రులు, పాఠశాలలు మరియు కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తన సందర్శనలో, ప్రధానమంత్రి భవిష్యత్ నామో ఆసుపత్రి 3డీ మోడల్‌ను సమీక్షించి, దాని ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశేషమైన అంశం భారతదేశంలోనే తొలిసారి అభివృద్ధి చేసిన ఎఐ ఆధారిత మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స రోబోటిక్ వ్యవస్థ “మిసో్స” ఆవిష్కరణ. దీనిని మెరిల్ సిఇఓ వివేక్ షా ప్రదర్శించారు. “మెరిల్ వద్ద, శస్త్రచికిత్సల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంతో పాటు క్లినికల్ ఫలితాలను మరియు రోగుల కోలుకునే సమయాన్ని మెరుగుపరిచే ప్రపంచ స్థాయి సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో మేము కట్టుబడి ఉన్నామని అన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



కాజీపేట, మార్చి 10(వుదయం ప్రతినిధి) : కాజీపేట మండలంలో ఆరుట్ల రామచంద్ర రెడ్డి నగర్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు భారతీయ జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రాస మల్ల దీన పాల్గొని మాట్లాడుతూ మహిళలందరూ వంటింటికే పరిమితం కాకూడదని కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధి లో మహిళలు పాత్ర కీలకమని రాస మల్ల దీన అన్నారు మహిళ ఉపాధ్యా రాలైన సావిత్రిబాయి పూలే చిన్నతనం నుండే ఒక పేద గ్రామీణ కుటుంబంలో జన్మించిన మహిళలకు అందరికీ చదువు ఉండాలని పల్క, బల్పం పట్టి అందరికీ విద్య నేర్చుకొని సమాజంలో ముందుండాలని ఆనాడే అనేక నిర్బంధాలను ఎదుర్కొని మహిళల కోసం ముందుండి పోరాటం చేయాలని పిలుపునిచ్చిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో పోగుల రమాదేవి, జి కోమల ,ఏ రజిత, కే సరిత, సరూప, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం



జయశంకర్ భూపాలపల్లి మార్చి 10(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు సోమవారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాబు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మంథని నియోజకవర్గంలోని అన్ని మండలంలో దళిత వార్డులో రోడ్ల కి పది కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, మహాదేవపూర్ మండలానికి కోటి ఐదు లక్షల యాభై వేల రూపాయలు నిధులు మంజూరు చెయడం జరిగిందాని అన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలో అగ్నిమపాక కేంద్రాని మరియు ఉద్యోగాలను మంజూరు చేపించిన ముఖ్యమంత్రి కీ,ఈ ప్రాంత అభివృద్ధి ప్రధాత దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలతోపాటు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ అధ్యక్షులు కోట రాజబాబు, సుధాకర్, అశ్రర్, నాయిమ్, వామన్ రావు,వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 10(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను స్థానిక అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలను, పరీక్షల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు...




రాయపర్తి మార్చి 10(వుదయం ప్రతినిధి): చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలును పురస్కరించుకొని,మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, దళిత రత్న అయిత మల్లేష్ విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసి స్త్రీ హక్కుల కొరకు పోరాటం చేసి అగ్రవర్ణాలచే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఈ దేశపు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, ప్రతి ఒక స్త్రీ నేడు చదువుకుంటుందంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే త్యాగం వల్లనే అని ఎంతో మంది స్త్రీలను నేడు తెలుసు.. తెలియదు ఎందుకంటే ఈ యోధురాలు గురించి విద్యాభ్యాస పుస్తకాలలో ఎక్కడ కూడా లిఖించకుండా జాగ్రత్త పడ్డారు అగ్రవర్ణాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గారె శ్రీనివాస్, మద్దెల వెంకటేశ్వర్లు, యాకన్న, కంటం వీరస్వామి, ఐత లక్ష్మణ్,సంపత్, చల్ల నరేష్, ఇల్లందుల చందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.



కొయ్యడ శ్రీనివాస్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం రోజున పట్టణంలోని బస్టాండ్ కూడలిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కుల మతాలకతీతంగా నాణ్యమైన విద్యను అందించడానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి 15 నెలల కాలంలోనే 200 కోట్లు తీసుకొచ్చి పరకాల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. మరియు పరికల్ ఎగ్రరిట్టుగుట్ట రోడ్డు కూడా ఫోర్ లైన్స్ గా నిధులు తీసుకొచ్చి పరకాల ను అభివృద్ధి చేసే దిశలో వారు ముందడుగు వేస్తున్నారని ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వారు కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మరియు వారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, రూరల్ పరకాల మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి. సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ, కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగురేశ్వర్ రావు పంచాగిరి జయమ్మ రామ్మూర్తి రంజాన్ అలీ వబ్బ శ్రీనివాన్ అల్లం రఘునారాయణ దాసరి బిక్షపతి మడికొండ సంపత్ సదానందం గౌడ్ పసుల రమేష్ రఘుపతి గౌడ్ ఈర్ల చిన్ని తోట రవి సదన్ కుమార్ వెంకటస్వామి దావు పరమేశ్వర్ దర్శన వేదం ఎండి షఫీ యాకుబ్ పాషా ఎండి షబీర్ మంద శ్యామ్ సుమన్ సల్మాన్ శ్రీధర్ అనిల్ నాగరాజు మోహన్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన నడికుడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్.



వరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికుడా మండల కేంద్రం లోని నడికుడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మన పరకాల నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం 200 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, మన ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు నడికుడా మండల కాంగ్రెస్ పార్టీ తరఫున పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్సం మల్లారెడ్డి, గొల్కొండ సదానందం, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, రావుల సురేష్, జిల్ల శ్రీనివాస్, బొట్ల అనిల్, దుప్పటి రాజయ్య, రవి, రమేష్, సురయ్య, శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాజె శంకరయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సి పి ఆర్ ద్వారా శిశువు ప్రాణం కాపాడిన నర్వ 108 సిబ్బంది



నారాయణపేట టౌన్ మార్చి 10(వుదయం ప్రతినిధి) సిపిఆర్ ద్వారా ఓ శిశువు ప్రాణాన్ని కాపాడిన సంఘటన ఒకటి నర్వ మండలంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఇందుకుగాను 108 సిబ్బంది అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.నర్వ మండలంలోని రాయికోడు గ్రామానికి చెందిన అఖిల తన మొదటి కాన్పు కోసం నర్వ ప్రభుత్వాసుపత్రికి వచ్చింది. తనకు మొదటి కాన్పులో మగ శిశువు ఆస్పత్రిలోనే జన్మించిన తరువాత ఆ నవజాత శిశువు కదలికలు,శ్వాస లేకపోవడం, పుట్టగానే ఏడవకపోవడం తల్లి కడుపులోనే ఉమ్మనీరు మింగడంతో, ఆ నవజాత శిశువు చనిపోయిందని వారు భావించారు.వెంటనే ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న నర్సు తో పాటు బంధువులు 108 అంబులెన్సుకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నర్వ108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఆసుపత్రిలో నుంచి అంబులెన్స్ లోకి తీసుకొని, ఈ ఆర్ సి పి డాక్టర్ శివ, మౌనిక సూచనలతో సి పి ఆర్ చేస్తూ నవజాత శిశువుకు ఆక్సిజన్ మందులు అందించారు.వారి సూచనలతో 108 ఈఎంటి రాజకుమార్ ప్రథమ చికిత్స చేయడం వల్ల నవజాత శిశువును బ్రతికించగలిగారని మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రి చిన్న పిల్లల వైద్యురాలు , డాక్టర్ మమతా, నర్వ 108 అంబులెన్స్ సిబ్బందిని బంధువులు, జివికె ఈఎంఆర్ఐ సంస్థ అధికారులు, జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ సిబ్బందిని అభినందించారు.

### ఇండియన్ ఒలింపియాడ్ విజేతలను అభినందించిన.. శీలం వెంకటరెడ్డి



మధిర,మార్చి10 (వుదయం ప్రతినిధి) మన ఇండియన్ బ్రిలియంట్ ఇండియన్ ఒలింపియాడ్ విజేతలను అభినందించిన భరత్ కిడ్స్ స్కూల్ కరెస్పాండెంట్ శీలం వెంకటరెడ్డి. గత నెల 22 న ఖమ్మం ఎస్బిఐటిలో మన ఇండియా బ్రిలియంట్ ఇండియా ఒలంపిక్ యాడ్ నందు వీరంశట్టి విష్ణు 5వ తరగతి రాష్ట్ర టాపర్ 46/50 మార్కులు. మరియు కె. చిన్మయి %ఎ×% తరగతి జిల్లా టాపర్ 44/50 మార్కులు సాధించి విజేతలుగా నిలిచినందుకు భరత్ కిడ్స్ స్కూల్ కస్పాండెంట్ శీలం వెంకటరెడ్డి వారిని అభినందించారు.

## వ్యక్తి గత స్వార్థం కోసం కాదు ప్రజల కోసం పనిచేస్తాం..

**ఒకటి రెండు పత్రికల ఆరోపణలు అర్థ రహితం.**
**బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి..**
**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్..**




మార్చి 10 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తామని బిఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు టేకుమట్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో మరియు జిల్లాలో అనేక అక్రమ దందాలు మూడుపువ్వులు ఆరుకాయలుగా వెలుగొందుతున్నాయని, ఇన్ని అక్రమ దందాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గత కొన్ని రోజులుగా అనేక పోరాటాలు చేస్తున్నామని, తద్వారా శాసనసభ్యులు,అధికారులు స్పందించి వాటిని అరికట్టుటకు అనేక చర్యలు తీసుకున్నారని,అందులో భాగంగానే కలికోట- ఓడేడు మానేరు పైన వంతెన నిర్మాణం చేయాలని, అక్రమ టోల్ టాక్స్ రద్దు చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేశామని, మరియు కొన్ని పత్రికలు ఇట్టి దందాను గుర్తించి అరికట్టే విధంగా కథనాలు రాసారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, వారి కథనాల మూలంగా అధికారులు టోల్ టాక్స్ ను రద్దు చేశారని, అక్రమ వసూళ్లకు అలవాటు పడ్డ వ్యక్తులు రోడ్ ను జేసీబీ తో ధ్వంసం చేశారని, ఇంత తతంగం జరుగుతున్న ఒకటి రెండు పత్రికలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులకు వత్తాసు పలికే విధంగా కథనాలు రాసారని,పత్రికలు ప్రజలకు వారధిలా ఉండాలని, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరే విధంగా పనిచేయాలని ఇది జీర్ణించుకోలేని ఒకటి రెండు పత్రికలు వారి స్వార్థం కోసం అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నాయని, మీరెన్ని అసత్య ఆరోపణలు,కథనాలు రాసిన అంతిమ విజయం ప్రజలదే అని, ఎల్లప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని, ప్రయాణికుల బాధలను అర్థం చేసుకుని వెంటనే రోడ్ గుంతలు పూడ్చి వేయించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కసరవేణి. కుమార్ యాదవ్, బీ ఆర్ ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## భీంగల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కూనె జితేందర్‌లి



బాల్కొండ మార్చ్ 10.(వూదయం-ప్రతినిధి). లిభీంగల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీలో ఉండగా అధ్యక్ష హెూదాను కైవసం చేసుకోవడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేశారు.సుదీర్ఘకాలంగా ఒకవైపు రోగుల సేవలో తరిస్తూ తమదైన శైలిలో మీడియా రంగంలో ఒక వెలుగు వెలుగుతూ 13 ఓట్ల మెజారిటీ తో కూనె జితేందర్ విజయ దుందుభి మోగించారు.ఉపాధ్యక్షుడుగా పృథ్వీ రాజ్, కార్యదర్శి గా బార్కుంట రవి,కోశాధికారి గా అంబటి చంద్రం ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూనె జితేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. భీంగల్ ఒకప్పటి పాత తాలూకా కేంద్రమైన ప్రెస్ క్లబ్ లేకపోవడం చాలా విచారకరం అని అన్నారు. కార్యసాధకుడిగా ప్రెస్ క్లబ్ కు స్వంత నూతన భవన నిర్మాణానికై కృషి సల్పుతానని పేర్కొన్నారు. నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపించిన పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.లి

## సర్వ మతాల సమ్మేళనం భారతదేశం



మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు ఉత్తం పద్మావతి రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగటి యాదాద్రి అనంతగిరి, వుదయం ( మార్చి 10) అనంతగిరి మండల పరిధిలోని ముస్లిం సోదరులకు ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో ఉత్తం పద్మావతి రెడ్డి యువసేన అధ్యక్షుడు తోగటి యాదాద్రి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి ఒక విశిష్టత ఉందని అన్ని మతాల సమ్మేళనము సర్వ మతాలను సమానంగా చూసేది ఒక భారతదేశంలోనే అన్నారు రంజాన్ పండుగకు ప్రధాన కారణం ముస్లింల పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించిందన్నారు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు కఠిన ఉపవాస దీక్షలు దానధర్మాలు ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది కాబట్టి చాలా పవిత్రమైన రోజులు అన్నారు ఈ మాసంలో ముస్లింలు పవిత్రంగా నిష్టగా ఓపికతో ఉండి ఉపవాస దీక్షలు చేస్తారని ప్రతి ఒక్కరూ నిష్టతో ఉండడం వలన తమ ఆరోగ్యానికి కాపాడుకోవడమే కాకుండా తమ చుట్టూ పక్కల వారి ఆరోగ్యాన్ని కాపాడిన వారు అవతారన్నారు ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్క మండల పరిధిలో ముస్లిం లందరికీ ఇఫ్తార్ విందును అందించడం ద్వారా అది మత సామరస్యానికి ప్రతీకగా సమాజానికి చాటి చెప్పడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుగు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి, ముత్తినేని కోటేశ్వరరావు, వివిధ గ్రామాల నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తొలి ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, బీసీల సావిత్రిబాయి పూలే వర్ధంతి



ఎసావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక. ు –తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు విద్యా ప్రదాత అయిన సావిత్రి బాయి పూలే. సమాజంలో మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తొలి ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈరోజు ఉదయం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసం దగ్గర సభ్యులందరూ సమావేశమై సావిత్రిబాయి పూలే పటం పెట్టి దండ వేసి పూలతో ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులను మాట్లాడుతూ, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు విద్యా ప్రదాత అయిన సావిత్రి బాయి పూలే వారి చదువు చెప్పడమే కాక, కాక సాంఘిక దురాచారాలు పై పోరాడిన తొలి మహిళ అని, స్త్రీల హక్కులకై పోరాడి, సమాజానికి ఆదర్శ మహిళగా పేరు తెచ్చుకున్నరని, బీసీల ఆరాధ్య దేవత అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్,బీజేపీ నేత రాజానగరం రవి, పుట్టపాక బాలు, శివకుమార్ ,కృష్ణయ్య,నాగరాజు, రామస్వామి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ....



రాయపర్తి మార్చి 10 (వుదయం ప్రతినిధి):మండలం కొత్తూరు, పెర్కవేడు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిదేని నారాయణ భార్య దేవకమ్మ, మంచాల మల్లయ్య, ఊగ యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,స్థానిక తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కొమ్ము రాజు, ఎల్లస్వామి, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు ,భాష బోయిన సుధాకర్, కోలా సంపత్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష.



ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి. పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి): మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.....ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ నియమకాలు నిలిపివేయాలి .... త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ... రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్ మాదిగ ఉపాధ్యక్షులు కొమ్ముల చిరంజీవి చిలువేరు నరేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి హనుమకొండ విజయ్ కుమార్ మాదిగ కామరెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రాజశేఖర్ మాదిగ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల కృష్ణ మాదిగ పోచారం గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మడి సురేంద్ర మాదిగ మల్లక్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మంగళపల్లి రాజు మాదిగ వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరుభాను మాదిగ మాదిగ యువసేన మండల కన్వీనర్ పాల్గొన్నారు.

## భవన్స్ న్యూ సైన్స్, కాలేజీలో ఘనంగా"వాణిజ్య దీపిక"




హైదరాబాద్ మార్చి 10 ఛబీభారతీయ విద్యాభవన్ , భవన్స్ న్యూ సైన్స్, కాలేజీలో మార్చి 5 మరియు 7 తేదీలలో రెండు రోజుల పాటు "వాణిజ్య దీపిక" (కామర్స్ మీట్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ చైర్మన్ డా. ఎస్. జైకిషన్ , డా. వై. అశోక్ (సలహాదారు), ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణ రావు విద్యార్థులను ప్రోత్సహించి, క్రియేటివ్ ప్రాజెక్టులు ప్రదర్శించేందుకు ప్రోత్సహించారు.విద్యార్థులు రూపొందించిన "రోబో", "కృత్రిమ మేధస్సు (%ూ×%) వ్యాపారంలో వినియోగం", "కామర్స్ లో %ూ×%" వంటి నమూనాలు, అలాగే వివిధ పోస్టర్లు చాలా ప్రశంసలు అందుకున్నాయి.ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ (ప్రిన్సిపాల్, కామర్స్ %a% బిజినెస్ మేనేజ్మెంట్, %ూ.ఖ%) హాజరై, విద్యార్థులకు విలువైన మార్గదర్శనం అందించారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, %ూ.ఖ%) హాజరై, విద్యార్థుల క్రియేటివిటీకి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ డా. ఎస్. జైకిషన్ మాట్లాడుతూ 1956లో న్యూస్ సైన్స్ కాలేజ్ సి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో విద్యా సౌకర్యాలు లేని సమయంలో వెనుకబడిన తరగతుల వారికి విద్య అందుబాటులో ఉంచడానికి ఈ కాలేజీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలు కనుగొనంగా ఆయన ఆదేశం మేరకు సుదర్శన్ హైదరాబాద్ వచ్చి ఈ కాలేజీ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కాలేజీ స్టార్ట్ అయినప్పటి నుండి ఇందులో ఇందులో చదువుకున్న వారు ఆణిముత్యాలుగా తయారై దేశానికి ఈ తోతిక సేవలను అందిస్తున్నారు ముఖ్యంగా ప్రధానమంత్రి హెల్త్ ట్రస్ట్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు లక్ష్మణ్,ఐ ఏ ఎస్ అధికారులు కెవి రమణ చారి, , రేవంత్ పీటర్,శాంతి స్వరూప్ , ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ,ఆర్ బి ఐ లో కూడా పలువురు ఉన్నత పదవులను చేపట్టి దేశానికి రాష్ట్రానికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పివి కృష్ణారావు మాట్లాడుతూ మేనేజ్మెంట్ సహకారంతో ఈ వ్యవస్థ ఇప్పటివరకు నిర్వహిస్తూ వస్తున్న నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ వాణిజ్య దీపిక కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి అవకాశం పొందారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆశిస్తున్నాము! ఈ కార్యక్రమాన్ని భవన్ న్యూ సైన్స్ కళాశాల (వాణిజ్య విభాగం), శ్రీమతి కె. అర్చన మరియు శ్రీమతి మాధవి సమన్వయం చేశారు. ప్రభుత్వం ఈ కళాశాలకు మరింత ప్రోత్సాహం అందిస్తే రానున్న కాలంలో దేశానికి మరింత మంది ఆణిముత్యాలను అందించే అవకాశం ఉందన్నారు. వాణిజ్య రంగంలో కొత్తూరువ మేధస్సును విద్యార్థులకు అందించే ఉద్దేశంతో కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విజయవంతమైంది.


## జర్నలిస్ట్ బందెల రాజశేఖర్‌కు జిల్లా అధికారుల సంఘం నుండి రూ. 50,000 ఆర్థిక సహాయం



పెద్దపల్లి జిల్లా, మార్చి 10 (వుదయం): పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో చినరాపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్‌కు రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు, జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి పాల్గొని చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రెస్ మేధావుల సంక్షేమం కోసం తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి సేవ చేస్తూనే, వ్యక్తిగతంగా ఎదుర్కొనే సమస్యలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్థిక సహాయం

# కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి పాలకమండ

- చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మద్ది ప్రతాప్ రెడ్డి
-ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్

గుమ్మడిదల మండలం మార్చి10(వుదయం ప్రతినిధి): వీరన్న గూడెం గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా మద్ది ప్రతాప్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ ధర్మకర్తలుగా... యాదగిరి గౌడ్, వీరస్వామి, పోతరాజు ఆశ, గడ్డం జంగారెడ్డి, ఎం.శ్రీనివాస్ గౌడ్, బజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, ఎం.వీర మల్లేష్, జి కోటేశ్వర్ గౌడ్, బి. భాస్కర్ గౌడ్, యు. అశోక్ గౌడ్ లు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వసతులను సదుపాయాలను సమకూర్చి ఆలయ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. నూతన కమిటీని ముఖ్య అతిథులు, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వైద్య విద్యార్థి కి మహా ఆది సేవ సమితి మస్ అందించిన ఆపన్నహస్తం



సంగెం మార్చి10(వుదయం ప్రతినిధి): హసన్ పర్తి గ్రామానికి చెందిన బొక్క కుమార స్వామి సునీత దంపతుల కుమార్తె స్మైలికాదేవి వరంగల్ ప్రతిమా రిలీఫ్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుచున్నది. వీరు నిరుపేద కుటుంబం అయినందున ఈ అమ్మాయికి చదువు నిమిత్తము 13000 ఆర్థిక సహాయమును మస్ సంస్థ ప్రతినిధులు మైనింగ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ చిన్నపల్లి కొమరయ్య, జైళ్ల శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాతంగి వీరస్వామి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కుంభగిరి యేసుదాస్, డాక్టర్ చిన్నపెల్లి విజయ్ కుమార్ అందజేశారు. అనంతరం మాస్ ప్రతి నిధులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం పే బ్యాక్ ట్ సొసైటీ లో భాగంగా ఇప్పటివరకు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో మాదిగ నిరుపేద విద్యార్థులకు సుమారుగా 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం అందజేశామని తెలిపారు.. ఆర్థికంగా వెనకపడిన మాదిగ నిరుపేద విద్యార్థులను ఉన్నత విద్య సహాయం కోసం మాస్ ప్రతినిధుల దృష్టికి తీసుకురాగలిగితే..సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ %ణతీ%.మాతంగి వీరాస్వామి 9290809077., %ణతీ%. విజయ్ కుమార్ సీనపల్లి 90107303380

# ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ



మెదక్, ( 2025 మార్చ్ 10 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలి.

వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా.......



కోదాడ టౌన్ మార్చి 10(వుదయం) ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం నేటి వరకు రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు అనేక కారణాల చేత రుణమాఫీ కానీ రైతులకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులందరి రుణాలు మాఫీ చేయాలన్నారు. సాగు చేసిన భూములు అన్నిటికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ఖరీఫ్ లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటి వరకు కూడా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోస నిధులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం హెచ్ఎంటి, సింట్లు రకం ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. వరి పంటలు కోతదశకు వస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్ రెహమాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ మార్చి 10(వుదయం ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా స్థాయితో పాటు, మండల, గ్రామస్థాయి వరకు ఇదే ఒరవడిని పాటించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం ప్రజలు పెద్ద ఎత్తున ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను సమర్పించారు. సుమారు 100 ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులు సమర్పించగా, అందులో ఎప్పటిలాగే వ్యక్తిగత విషయాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి, ఆ తర్వాత భూములకు సంబంధించిన ఫిర్యాదులు ,ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులను సరైన విధంగా పరిష్కరించాలని, ఫిర్యాదుదారులకు ఫిర్యాదు పరిష్కారం పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఒకవేళ పరిష్కారం కానట్లయితే ఎందుకు కావటం లేదో తెలియజేయాలి అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలను ఆయా శాఖల అధికారులు మీడియా ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. భూములకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక



దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు.

# కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి..

. పలుమార్లు మురికి కాలువ అపరిశుభ్రంగా ఉందని చెప్పిన లెక్కచేయని కార్యదర్శి నవీన్ రెడ్డి
. డెంగ్యూ వ్యాధి సోకి లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకున్న యువకుడు
. కొన ప్రాణంతో పోరాడి బ్రతికిన యువకుడు అంబాల రాహుల్ గాంధీ



ఎల్కతుర్తి మార్చి 10(వుదయం ప్రతినిధి) ఎల్కాతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.
ఆరోగ్యమే మహాభాగ్యం అనె ఆ రోజుల్లో పెద్దలు చెప్పిన మంచి సామెత వాస్తవమైనప్పటికీ నేటి సమాజంలో భిన్నంగా కొనసాగుతున్న అలా పలుమార్లు మురికి కాలువ అపరిశుభ్రంగా ఉందని దోమలు రాకుండా మురికి కాల్వ శుభ్రం చేపించమని వల్బాపూర్ కార్యదర్శి నవీన్ రెడ్డికి విన్నవించుకున్న పట్టించుకో లేదు అని చివరికి దోమల వలన డెంగ్యూ వ్యాధి సోకి తెల్ల రక్త కణాలు తగ్గడం చివరికి అనారోగ్యానికి గురై లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని కొన ప్రాణంతో బ్రతికి ఉన్నానని చెప్పారు ఎల్కతుర్తి మండలం వల్బపూర్ గ్రామానికి యువకుడు అంబాల రాహుల్ గాంధీ ఇప్పటికీ అదేవిధంగా మురికికాలు ఉందని ఏమైనా ఖర్చులకు కావాలంటే నా వ్యక్తిగతంగా సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపిన కూడా లెక్క చేయనటువంటి కార్యదర్శి నవీన్ రెడ్డి పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని అపరిశుభ్రంగా ఉన్నటువంటి మురికి కాలువను తక్షణమే శుభ్రం చేయించి ప్రజలు రోగాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై అధికారులపై ఉందని తెలిపారు

# ఉత్సవాలలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే



పాపన్నపేట, 10 మార్చి, ( వుదయం ప్రతినిధి ): పాపన్నపేట మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించి, సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సీతానగరం లో జరుగుతున్న బీరప్ప జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్, సీతానగరం భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

: కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 10,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి కృష్ణ కాలనీలో సీసీ రోడ్ లేకపోవడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి ఎన్ఎంసీ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూ.25,00,000 మంజూరు చేయించారు. శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నాదని, ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె జనార్దన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, జై సింహా రెడ్డి, నాగేశ్వర్ రావు, విజయ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న జన్మదిన వేడుకలు



పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుడు రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నడి కూడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు నాగూర్ల సంతోష్ రావు రైతు నాయకులు వరికెల కిషన్ రావు మాజీ సర్పంచులు తిప్పర్తి సాంబ రెడ్డి కాసుగుల బంగారు బాబు వంగ కొమురయ్య ఉపసర్పంచ్ మాజీ నాగూర్ల ధర్మారావు నాయకులు బైరెడ్డి రాజిరెడ్డి నాగూర్ల రాజేరు భాష పోయిన కొమురయ్య వంగ ఐలయ్య వద్దం శ్రీధర్ రెడ్డి తాళ్లపల్లి రమేష్ పాడి చందర్ రెడ్డి ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు కోడేపాక మొగిలి సురావు కిషన్ రావు సురావు శివరావు సురావు బాపూరావు మొర్తల దేవేందర్ మోకిడి రాజన్న జింక జువ్వ పోషాల్ వరికెల రాజు కోడేపాక సారయ్య కిన్నెర ఐలయ్య భోగం బిక్షపతి తలగంప స్వామి బాసిడి బాపూరావు సురావు దివాకర్ తలగంప నరేష్ సురావు శ్రీనివాస్ అందాపురం యుగంధర్ హింగె రాజేశ్వరరావు తదితరులు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో వెంచర్ లో ఉన్న విద్యుత్ స్తంభం, తీగల తొలగింపు

బాన్సువాడ, మార్చి10(వుదయం ప్రతినిధి): బాన్సువాడ పట్టణంలోని బోర్లం రోడ్డులోని ఒక వెంచర్లో విద్యుత్ శాఖకు సంబంధించిన స్తంభం, విద్యుత్ తీగలను సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకుండానే తొలగించిన సంబంధిత రియల్ ఎస్టేట్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత విద్యుత్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల భద్రత రక్షణే ప్రధాన లక్ష్యం

కామారెడ్డి, మార్చి10(వుదయం ప్రతినిధి): ప్రజల భద్రత, రక్షణే తన ప్రధాన లక్ష్యం అని కామారెడ్డి జిల్లా నూతన ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. 2015 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి అయిన జిల్లా ఎస్పీగా ఆయన. రాజేష్ చంద్ర సోమవారం, ఎస్పీ సింధు శర్మ నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించుతున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



లక్షెట్టిపేట, మార్చి 10 (వుదయం ప్రతినిధి): సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు లక్షెట్టిపేట పట్టణంలోని మోడల్ లో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం, మోడల్ కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చాతరాజు, మోడల అధ్యక్షులు సామనపల్లి దుర్గాబాయ్ మాట్లాడుతూ.. ఆనాటి సమాజంలో అక్షరాలు నేర్చుకోవడమే నిశిద్ధమని, అలాంటి సమాజంలో ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకోవాలని, వితంతువులను ఆదుకోవాలని, వివక్షత లేని సమాజం కోసం కలలు కన్న మహనీయురాలన్నారు. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాతరాజు రాజన్న, మండల ఉపాధ్యక్షులు బైరం లింగన్న, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు లింగంపల్లి సుధాకర్, కండె మొగిలి, మంచాల కుమార్, మోడల ప్రధాన కార్యదర్శి మామిడి ప్రదీప్, తోట రవిష్, చాతరాజు శివ కుమార్, చాతరాజు రాజేష్, లింగంపల్లి శ్రీకర్, చాతరాజు సంతోష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## పన్ను చెల్లింపు ఇక మరింత సులభం..




భారతదేశంలో నిర్ణీత ఆదాయం దాటాక పౌరులు ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్నుదారులకు పెరిగిన టెక్నాలజీ ద్వారా సౌలభ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకుంటుంది. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపు విధానాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఈ నేపథ్యం ఈ-పే ద్వారా పన్ను చెల్లించే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతదేశంలోని ఆదాయపు పన్ను రిటర్న్ ఫైల్ చేసే వారి కోసం ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఈ-పే పన్ను సేవలకు అందుబాటులో ఉన్న 30 బ్యాంకుల జాబితాను ఆదాయపు పన్ను శాఖ విడుదల చేసింది. ఈ సారి ఈ-పే పన్ను సేవల కోసం రెండు కొత్త బ్యాంకులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌తో పాటు తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ ద్వారా కూడా ఈ-పే పన్ను సేవలను పొందవచ్చు. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ పోర్టల్‌లో వివరాలను అప్‌గ్రేడ్ చేశారు. తాజా చర్యలతో మొత్తం 30 బ్యాంకులు ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ పన్ను చెల్లింపులకు అందుబాటులో ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డీసీబీ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, జమ్ము & కాశ్మీర్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, పంజాబ్ & సింధ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, ఆర్‌బీఎల్ బ్యాంక్, యుకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సిటీ యూనియన్ బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ ద్వారా ఈ-పే పన్ను సేవలను పొందవచ్చు.

## మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల జోరు..




భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ప్రస్తుతం ఈవీ వాహనాల జోరు పెరిగింది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల అమ్మకాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు ఈవీ స్కూటర్ల వెర్షన్లు రిలీజ్ చేస్తున్నాయి. అయితే వివిధిగా దొరికే ఈ స్కూటర్లలో ఏ స్కూటర్ ఎంచుకోవాలనే అనుమానం అందరికీ ఉంటుంది. ఒడిస్సే రేసర్ లైట్ M2 /MV2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 71,250 నుంచి రూ. 94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటర్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్‌ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ & కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ M2 /M V2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 71,250 నుంచి రూ. 94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటర్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్‌ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ & కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది. హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు.



## సామ్‌సంగ్ ఎస్23 ఫోన్‌పై బంపర్ ఆఫర్..

భారతదేశంలో ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్స్ వినియోగం బాగా పెరిగింది. ఇటీవల మంచి ఫీచర్స్‌తో వచ్చే ప్రీమియం స్మార్ట్ ఫోన్స్ అమ్మకాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో సామ్‌సంగ్‌కు సంబంధించిన ప్రీమియం స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎస్-23పై ఫ్లిప్‌కార్ట్‌లో బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేసే వారిని వారి బడ్జెట్ కొంత ఆలోచనల్లో పడేస్తుంది. ఇలాంటి వారు సామ్‌సంగ్ సూపర్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపును ప్రకటించింది. ఏకంగా ఈ ఫోన్‌పై రూ. 50,000 వరకు తగ్గింపు ఆఫర్ చేస్తున్నారు. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్ అసలు ధర రూ. 95,999గా ఉంది. ఈ ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో 56 శాతం భారీ తగ్గింపు తర్వాత కేవలం రూ. 41,999కే లభిస్తుంది. అంటే దాదాపు సగం ధరకే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. అలాగే సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్‌ను ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే 5 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్ కార్డులపై రూ. 750 వరకు అదనపు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. అలాగే మీరు మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను మార్చుకున్నప్పుడు దాదాపు రూ. 39,150 వరకు తగ్గింపు వస్తుంది. మీ పాత ఫోన్‌పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ రూ. 15,000 ఎక్స్ఛేంజ్ వాల్యూ కడితే ఈ ఫోన్‌ను కేవలం రూ. 26,999కే పొందవచ్చు.

## పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం,



పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. ముఖ్యంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి. పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. ముఖ్యంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి.. అందుకే.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. తాజాగా గోల్డ్, సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. సోమవారం (10 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 80,390, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ. 87,700 గా ఉంది. వెండి కిలో ధర రూ. 99,000 గా ఉంది. కాగా.. బంగారం 10 గ్రాములపై రూ. 10, వెండి కిలోపై రూ. 100 మేర ధర తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,540, 24 క్యారెట్ల ధర రూ. 87,850 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ. 80,390, 24 క్యాట్ల ధర రూ. 87,700 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ. 80,390, 24 క్యారెట్ల రేటు రూ. 87,700 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది.



## స్టార్టప్స్‌లో వేగుచుక్క 'స్విగ్గీ'

ఆలోచనను వ్యాపారంగా మార్చిన శ్రీహర్ష మాజేటి.. రూ. 1,400 కోట్ల ఆస్తులు ఒక ఆలోచన జీవితాలనే మార్చివేస్తుంది. ఇంకా ఎందరికో దిక్సూచిలా పని చేస్తుంది. ఫుడ్ డెలివరీ యాప్ 'స్విగ్గీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మాజేటి శ్రీహర్ష ప్రయాణమే. ఆలోచనను వ్యాపారంగా మార్చిన శ్రీహర్ష మాజేటి.. రూ. 1,400 కోట్ల ఆస్తులు ఒక ఆలోచన జీవితాలనే మార్చివేస్తుంది. ఇంకా ఎందరికో దిక్సూచిలా పని చేస్తుంది. ఫుడ్ డెలివరీ యాప్ 'స్విగ్గీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మాజేటి శ్రీహర్ష ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. 'స్విగ్గీ'తో దేశ ఫుడ్ డెలివరీ బిజినెస్ స్వరూపాన్నే మార్చివేసి రూ. 1,400 కోట్ల అధిపతిగా ఎదిగిన తెలుగు బిడ్డ మాజేటి శ్రీహర్ష విశేషాలు. మాజేటి శ్రీహర్ష, భారత ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ 'స్విగ్గీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ. మన దేశ అంకుర సంస్థ(స్టార్టప్)ల్లో స్విగ్గీలా సూపర్ డూపర్ హిట్టయిన స్టార్టప్ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఈ యాప్ మన దేశ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఫుడ్ బిజినెస్ స్వరూప, స్వభావాల్నే మార్చివేసింది. చేతిలో మొబైల్, అందులో స్విగ్గీ యాప్ ఉంటే చాలు. మనకు ఇష్టమైన ఏ రెస్టారెంట్ నుంచైనా పసందైన ఆహారాన్ని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి నిమిషాల్లో ఆస్వాదించవచ్చు. మన దేశ ఫుడ్ బిజినెస్ స్వరూపాన్ని ఇంతగా మార్చివేసిన మాజేటి శ్రీహర్ష జీవితం ఎందరో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చక్కటి ప్రేరణ. విజయవాడలో పుట్టి పెరిగిన శ్రీహర్ష ఉన్నత మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు.

తల్లి డాక్టర్. తండ్రికి విజయవాడలో చిన్న రెస్టారెంట్ ఉండేది. శ్రీహర్ష ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి అదే ప్రేరణ అనుకోవచ్చు. తండ్రి వ్యాపార మెళకువలు, తల్లి క్రమ శిక్షణ శ్రీహర్ష ఉన్నతికి పునాదుల్లా పని చేశాయి. ఎంతో మంది ప్రముఖులను తీర్చిదిద్దిన రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్‌లో ఆయన తన ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇంజనీరింగ్‌తో ఆగక ఫిజిక్స్‌లోనూ పీజీ పూర్తి చేశారు. అంతటితోనూ ఆగకుండా చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్ కోర్సు లెవల్ 2 కూడా పూర్తి చేశారు. తర్వాత కోల్‌కతా ఐఐఎం నుంచి పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. ఈ కోర్సులన్నీ శ్రీహర్షలో దాగి ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు సానపట్టాయి.

## దేశీయ మార్కెట్లు లాభాలతో ప్రారంభం



నష్టాలకు బ్రేక్‌పడి దేశీయ మార్కెట్లు ఈ వారంలో లాభాలతో మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల సూచీలకు మద్దతుగా నిలుస్తుండటంతో సోమవారం ట్రేడింగ్‌లో మార్కెట్లు లాభాలను సూచించాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా లాభపడగా, నిఫ్టీ 22,600 మార్క్‌ను దాటింది. ఈరోజు ఉదయం 9 గంటల 30 నిముషాల సమయంలో సెన్సెక్స్ 227 పాయింట్లు పెరిగి 74,560 వద్ద, నిఫ్టీ 72 పాయింట్ల లాభంతో 22,625 వద్ద ట్రేడవుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 34 పైసలు క్షీణించి 87.29గా కొనసాగుతోంది. నిఫ్టీలో సన్‌ఫార్మా, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు రాణిస్తుండగా, ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, బజాజ్ ఆటో, ఐటీసీ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లు సోమవారం మిశ్రమంగా కనబడుతున్నాయి. జపాన్ నిక్కీ 0.57 శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.47 శాతం, ఆస్ట్రేలియా ఎఎస్ఎక్స్ సూచీ 0.2 శాతం మేర లాభాల్లో ఉండగా, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 1.69 శాతం నష్టాల్లో ట్రేడవుతోంది. చైనా మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. మరోవైపు, అమెరికా మార్కెట్లు గత శుక్రవారం లాభాలతో ముగిశాయి. ఎస్అండ్‌పీ 500 0.55శాతం, నాస్‌డాక్ 0.7శాతం, డోజోన్స్ 0.52శాతం మేర పెరిగాయి.

# జాతీయం – అంతర్జాతీయం



## సిరియాలో ఘర్షణలు..

బీరుట్: గత రెండు రోజులుగా సిరియాలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ అధ్యక్షుడు బషీర్ అల్–అసద్ మద్దుతుదారులు, ప్రభుత్వ బలగాలకు మధ్య జరిగిన ఘరణలతో సిరియాలో దాదాపు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన వారిలో 750 మందికి పైగా సామాన్య ప్రజలే ఉండటం గమనార్హం. అసద్ మద్దతుదారులు భద్రత సిబ్బందిని హత్య చేయడం వల్లే ఈ దాడులు మొదలైనట్లు తెలుస్తోంది. శుక్రవారం నుంచి భద్రతా బలగాలు.. అసద్ మద్దతుదారులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రతీకార దాడులు చేశారు. ఈ దాడుల కారణంగా సిరియా మరోసారి అతలాకుతలమైంది. గడిచిన 14 సంవత్సరాలలో ఇది అత్యంత భయంకరమైన మారణకాండ అని యుద్ధ నియంత్రణ సంస్థ ఒకటి వెల్లడించింది. అంతేకాక, బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ ప్రకారం.. ప్రభుత్వ భద్రతా బలగాలకు చెందిన 125 మందితో పాటు అసద్ మద్ధతుదారులలో 148 మంది ఈ ఘర్షణలో మృతి చెందినట్లు తెలుస్తోంది.

## భారత్‌కు యుద్ధం ముప్పు

న్యూఢిల్లీ : రెండు పొరుగు దేశాల నుంచి ఏక కాలంలో భారత్‌కు యుద్ధం ముప్పు పొంచి ఉందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు ద్వివేది సమాధానం ఇచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్తాన్ కుమ్మక్కు అవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్ మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని ఆర్మీ చీఫ్ అన్నారు. ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండడమేనని ఆయన అన్నారు. చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి ఇప్పుడు ఉన్న పరిస్థితి ఇది అని ఆయన చెప్పారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని ఆయన స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని ఆయన అన్నారు. అయితే, భారత్, బంగ్లాదేశ్ మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ద్వివేది తెలిపారు.

## ఉక్రెయిన్ సైనికులపై దాడికి గ్యాస్ పైప్‌లైన్‌ను ఉపయోగిస్తున్న రష్యా

కురుస్క్ ప్రాంతంలో వెనుక నుంచి ఉక్రెయిన్ దళాలపై దాడికి రష్యన్ ప్రత్యేక దళాలు ఒక గ్యాస్ పైప్‌లైన్ లోపల కిలోమీటర్లు నడిచారని ఉక్రెయిన్ మిలిటరీ, రష్యన్ వార్ బ్లాగర్లు వెల్లడించారు. ఒక అనూహ్య దాడిలో కీవ్ స్వాధీనం చేసుకున్న తన సరిహద్దు ప్రావిన్స్ భాగాలను తిరిగి తన అధీనంలోకి తెచ్చుకునేందుకు మాస్కో యత్నిస్తోంది. ఉక్రెయన్ ఆగస్టులో కురుస్క్ లోపలికి చొచ్చుకుపోయేందుకు సాహసోపేతంగా సీమాంతర దాడి ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా రష్యన్ భూభాగంపైకి అది అతిపెద్ద దాడిగా భావిస్తున్నారు. కొన్ని రోజుల్లోనే ఉక్రెయిన్ దళాలు వ్యూహాత్మక సరిహద్దు పట్టణం సుద్జాతో సహా వెయ్యి చదరపు కిమీ భూభాగాన్ని కైవసం చేసుకుని, వందలాది మందిని రష్యన్ యుద్ధ ఖైదీలుగా తీసుకున్నాయి. భవిష్యత్తులో శాంతి చర్చల్లో బేరసారాల్లో లబ్ధి పొందడం, తూర్పు ఉక్రెయిన్‌లో దాడుల నుంచి రష్యన్ సైనికులను మళ్లించేలా ఒత్తిడి చేయడం లక్ష్యంగా ఆ దాడి నిర్వహించినట్లు కీవ్ వెల్లడించింది. అయితే, ఉక్రెయిన్ అకస్మాత్ దాడి జరిగిన కొన్ని నెలల తరువాత కురుస్క్‌లో ఆ దేశం జవాన్లు 50 వేల మందికి పైగా సైనికుల అవిశ్రాంత దాడులతో భయవిహ్వలురై ఉన్నారు, ఆ 50 వేల మందిలో రష్యా మిత్ర దేశం ఉత్తర కొరియా సైనికులు కొందరు కూడా ఉన్నారు. వేలాది మంది



ఉక్రెయన్ జవాన్లను ప్రత్యర్థి దళాలు చుట్టుముట్టే ప్రమాదంలో ఉన్నట్లు యుద్ధ రంగం ఓపెన్ సోర్స్ చిత్రపటాలు సూచిస్తున్నాయి. ఉక్రెయిన్‌లో జన్మించిన, క్రెమ్లిన్ అనుకూల బ్లాగర్ ఒకరు 'టెలిగ్రామ్'లో చేసిన పోస్టుల ప్రకారం, యూరప్‌నకు గ్యాస్ సరఫరా కోసం మాస్కో ఇటీవలి వరకు ఉపయోగించిన పైప్‌లైన్‌లో దాదాపు15 కిమీ మేర రష్యన్ సైనికులు నడిచారు.

## కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి

యుఎస్ కాలిఫోర్నియాలోని బిఎపిఎస్ హిందూ ఆలయాన్ని గుర్తు తెలియని కొందరు వ్యక్తులు అపవిత్రం చేశారని, యుఎస్‌లో ఇటువంటి ఘటన జరగడం రెండవ సారి అని సంస్థ వెల్లడించింది. చినో హిల్స్‌లోని శ్రీ స్వామినారాయణ్ మందిర్‌పై దాడి జరిగిందని బొచసన్వాసి అక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్థ (బిఎపిఎస్ బాప్స్) శనివారం తెలియజేసింది. 'మరొక మందిర్, ఈ దఫా కాలిఫోర్నియా చినో హిల్స్‌లోని ఆలయాన్ని కొందరు అపవిత్రం చేసిన నేపథ్యంలో విద్వేషానికి వ్యతిరేకంగా హిందూ సమాజం సంఘటితంగా నిలుస్తోంది. చినో హిల్స్, దక్షిణ కాలిఫోరియాలోని సమాజంతో పాటు వేము ఎన్నడూ విద్వేషాన్ని పాతుకుపోనివ్వం' అని బాప్స్ పబ్లిక్ అఫైర్స్ 'ఎక్స్'



పోస్ట్‌లో స్పష్టం చేసింది. 'మా ఉమ్మడి మానవత్వం, విశ్వాసం శాంతి, అభిమానం పరిఢవిల్లేలా చూస్తాయి' అని సంస్థ పేర్కొన్నది. అయితే, ఘటన వివరాలను సంస్థ తెలియజేయలేదు. ఉత్తర అమెరికాలో హిందూత్వం అవగాహనను మెరుగుపరచడానికి అంకితమైన ప్రచార సంస్థ ఉత్తర అమెరికా హిందువుల సంకీర్ణం(కోహ్నా) గతంలోని ఇటువంటి ఘటనలను ప్రస్తావించి, సమగ్ర దర్యాప్తును డిమాండ్ చేసింది. 'మరొక హిందూ ఆలయంపై దాడి జరిగింది. ఈ దఫా కాలిఫోర్నియా చినో హిల్స్‌లోని దిగ్గజ బాప్స్ ఆలయం ఈ దాడికి గురైంది. హిందువుల పట్ల విద్వేషం ఏదీ లేదని, హిందూ భయం మన ఊహల్లో నుంచి పుట్టిందేనని మీడియా, విద్యా సంస్థలు స్పష్టం చేస్తున్న ప్రపంచంలో ఇది కేవలం మరొక రోజు' అని ఆ సంస్థ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నది. 'లాస్ ఏంజిల్స్‌లో సదరు 'ఖలిస్తాన్ రెఫరెండం' ముగింపునకు వస్తున్న రోజు ఇది సంభవించడం ఆశ్చర్యమేమీ కాదు' అని ఆ సంస్థ వ్యాఖ్యానించింది. గత కొన్ని సంవత్సరాల్లో అపవిత్ర ఘటనలు చోటు చేసుకున్న లేదా దోపిడీలు జరిగిన పది ఆలయాల జాబితాను కోహ్నా విడుదల చేసింది. కాగా, న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ జనరల్ ఈ ఘటనకు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

## అడ్‌హాక్ జడ్జీల నియామకానికి సిఫార్సులకు కేంద్రం నిరీక్షణ



న్యూఢిల్లీ : పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుదల దృష్టా హైకోర్టుల్లో అడ్‌హాక్ న్యాయమూర్తుల నియామకానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చి నెలపైనే కాగా కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టుల నుంచి ఇంకా ప్రతిపాదనలు అందలేదు. 18 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండడాన్ని సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుని తమ మంజూరు సంఖ్యలో పది శాతానికి మించకుండా అడ్‌హాక్ న్యాయమూర్తులను నియమించుకోవడానికి హైకోర్టులకు సుప్రీం కోర్టు జనవరి 30న అనుమతి ఇచ్చింది. కేసుల పెండింగ్‌ను తట్టుకోవడానికి హైకోర్టుల్లో అడ్‌హాక్ జడ్జీలుగా విశ్రాంత న్యాయమూర్తుల నియామకానికి రాజ్యాంగంలోని 224ఎ అధికరణం అనుమతిస్తోంది. అడ్‌హాక్ జడ్జీల నియామకం నిమిత్తం ఆయా హైకోర్టు (హెచ్‌సి) కొలీజియాల నుంచి ఎటువంటి సిఫార్సూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖకు అందలేదని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. నిర్దేశిత ప్రక్రియ ప్రకారం, హెచ్‌సి జడ్జీలుగా నియామకానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టు కొలీజియాలు సిఫార్సులను న్యాయ మంత్రిత్వశాఖలోని జస్టిస్ విభాగానికి పంపుతాయి. ఆ సిఫార్సులను సుప్రీం కోర్టు కొలీజియానికి పంపే ముందు అభ్యర్థులకు సంబంధించిన ఇతర వివరాలను ఆ విభాగం చేరుస్తుంది. ఆ తరువాత ఎస్‌సి కొలీజియం తుది నిర్ణయం తీసుకుని, ఎంపిక చేసిన వ్యక్తులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. కొత్తగా నియుక్తుడైన జడ్జీ 'నియామక పత్రం'పై రాష్ట్రపతి సంతకం చేస్తారు. అడ్‌హాక్ జడ్జీల నియామకం ప్రక్రియ దాదాపు ఒకే విధంగా ఉంటుంది. కాకపోతే నియామక పత్రంపై రాష్ట్రపతి సంతకం చేయరు. కానీ, అడ్‌హాక్ జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదాన్ని కోరతారు.

## మణిపూర్‌లో స్తంభించిన జనజీవనం

మణిపూర్ లో మళ్లీ హింసాకాండ చెలరేగడంతో కుకి ప్రాబాల్యం ఉన్న ప్రాంతాలలో జనజీవనం స్తంభించింది. సైనిక దళాల అణచివేత చర్యలకు నిరసనగా కుకీ, జో గ్రూప్ లు నిరవధిక బంద్ కు పిలుపునివ్వడంతో ముఖ్యంగా కాంగ్ పోక్పి జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. శనివారం కుకి నిరసనకారులకు, భద్రతాదళాలకు మధ్యజరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి చనిపోయాడు, 40మంది గాయపడడంతో కుకీ,జో గ్రూప్ లు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నాయి. చురచందాపూర్, టెంగ్నోపాల్ జిల్లాల్లోని కుకీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో నిరసనకారులు రోడ్లపై టైర్లు తగులపెట్టి, భారీ దుంగలను వేసి రాకపోకలను అడ్డుకుంటున్నారు. ఆ రోడ్ల పై అడ్డంకులు తొలగించేందుకు సైన్యం కష్టపడుతోంది.

ఇయితే కొత్తగా ఎలాంటి హింసాకాండ జరగలేదు. ఇంఫాల్ – ధిమాపూర్ మధ్య సాగే నేషనల్ హైవే 2 పైనా, గంఫిపై లోనూ వద్ద అదనపు బలగాలను దించి పహరాను ముమ్మరం చేశారు. కేంద్ర హెూం మంత్రి అమితషా ఆదేశంతో జనం రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగేందుకు అనుమతించడంతో ఆ ఆదేశానికి నిరసనగా ఆందోళన చేపట్టిన కుకీ లపై పోలీసులు బాష్పవాయువు ప్రోయగించడంతో ఘర్షణ మొదలైంది. ఈ ఘర్షణలో ఒకరు చనిపోగా, మరో మహిళ, పోలీసుతో సహా 40 మంది గాయపడ్డారు. భద్రతా దళాలకు చెందిన ఐదు వాహనాలు దగ్ధమయ్యాయి. అదనపు బలగాల రాకతో మరింత టెన్షన్ వాతావరణం నెలకొంది. కుకీ– జో గ్రూప్ లకు చెందిన స్థానిక గిరిజన నాయకుల ఫోరం నిరవధిక బంద్ ప్రతిపాదను పూర్తిగా సమర్థించింది. మైతీ లు చేపట్టిన శాంతి యాత్రను అడ్డుకుంటామని కుకీలు ప్రకటించగా, తగిన పర్మిషన్ లేదంటూ, పోలీసులు కాంగ్ పోక్పి వైపు శాంతి యాత్ర వెళ్లకుండా సెక్మై వద్దనే నిలిపివేశారు.



## స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలు ఆపేస్తే.. కీవ్ సేనలు కుప్పకూలుతాయి: ఎలాన్ మస్క్

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యాతో యుద్ధాన్ని నిరంతం కొనసాగేలా చేస్తున్నారని అమెరికా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆదివారం మండిపడ్డారు. ఒకవేళ తాను 'స్టార్ లింక్' ఇంటర్నెట్ సేవలను నిలిపేస్తే, యుద్ధరంగంలో కీవ్ సేనలు ఓడిపోతాయని హెచ్చరించారు. 'ఎక్స్' వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు మస్క్ స్పందించారు. 'శ్వేతసౌధం సమీపంలో భారీ ఉక్రెయిన్ జెండా ఆవిష్కరణకు నిధులు ఎవరు కేటాయించారు?' అంటూ ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జవాబుగా,'మొనాకోలో విలాస భవనాలు కలిగిన వారిపై, టాప్ 10 మంది ఉక్రెయిన్ సంపన్నులపై ఆంక్షలు విధించాలి. తద్వారా ఇలాంటి కార్యకలాపాలకు కట్టడి ఏర్పడుతుంది' అన్నారు. 'ఉక్రెయిన్‌నే ఎందుకు లక్ష్యం చేసుకుంటున్నారు?' అనే ట్వీట్‌కు మస్క్ స్పందిస్తూ 'ఉక్రెయిన్ విషయంలో చర్చలకు రావాలంటూ నేను ఇదివరకే పుతిన్‌కు సవాలు విసిరాను. కాగా కీవ్ సైన్యానికి మా స్టార్‌లింక్ వ్యవస్థ దన్నుగా నిలుస్తోంది.

ఒకవేళ దాని ఇంటర్నెట్ సేవలను వారికి నిలిపేస్తే ఉక్రెయిన్ ఓటమి ఖాయం. ఏళ్ల తరబడి సాగుతున్న ఊచకోత విసుగు పుట్టిస్తోంది.

వాస్తవికతతో ఆలోచించేవారు, పరిస్థితిని అర్థం చేసుకునేవారు ఎవరైనా ఈ యుద్ధాన్ని ఆపాలని కోరుకుంటారు' అని మస్క్ పేర్కొన్నారు.

## కుంభమేళా ముగిసినప్పటికీ 'సంగం'కు భక్తుల రాక



ప్రయాగ్‌రాజ్: మహా కుంభమేళా అధికారికంగా ముగిసినప్పటికీ భక్తులు ఇంకా వస్తూనే ఉన్నారని, కనుక కొన్ని ఏర్పాట్లను ఏడాది పొడవునా కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌కు చెందిన కల్నల్‌గంజ్ నివాసి నీరజ్ కేసరివనీ 'మహాకుంభమేళాకు పెద్ద ఎత్తున జనం రావడం వల్ల మేము ఇదివరలో దర్శించుకోలేకపోయాము. అయితే ఇప్పుడు వచ్చాము. ఆహ్లాదకరమైన సాయంత్రం, లెడ్ లైట్ల కాంతిలో సంగం ప్రాంతం నయనానందకరంగా ఉంది. ఇప్పటికీ మేళా కొనసాగుతుందన్నట్లుగా ఉంది' అని వివరించాడు. మహాకుంభమేళాకు పెద్ద ఎత్తున భక్త జనకోటి రావడం వల్ల చాలా మంది కుంభమేళాను సందర్శించలేకపోయారు. ఈ విషయాన్ని ఢిల్లీకి చెందిన డాక్టర్ దీక్ష పేర్కొంటూ 'జనం విపరీతంగా వస్తున్నారని తెలిసి మేము ఇదివరకు రావడంలో కాస్త వెనుకాడాము, ఇప్పుడు సంగంలో పుణ్యస్నానం ఆచరించి పుణ్యం సంపాదించుకున్నాను. అయితే మాకు నిరాశ కలిగించిన విషయం ఏమిటంటే నాగ సాధువులను చూడలేకపోయామన్నది' అని వివరించారు. పిటిఐ వార్తా సంస్థ విలేకరి మహాకుంభమేళా ప్రాంతం వెళ్లి చూశారు. అక్కడ అనేక మంది కార్మికులు త్రివేణి సంగం, అరైల్ ఘాట్, ఝూన్సీ వద్ద ఉన్న తాత్కాలిక కట్టడాలను కూల్చివేయడం గమనించారు. ఇదిలావుండగా మేళా అధికారి విజయ్ కిరణ్ ఆనంద్ అనేక మౌలిక వసతులు ఏడాది పొడవునా ఉండగలవని వివరించారు. వాటిలో లెడ్ లైట్లు, దుస్తులు మార్చుకునే గదులు, ఘాట్ల నిర్వహన వంటివి ఉన్నాయి. కాగా 3600 'పాంటూన్ వంతెనలు' మాఘ మేళా వరకు అలాగే కొనసాగిస్తామని వివరించారు. 4000 హెక్టార్ల మేర మహాకుంభమేళా ప్రాంతమంతా విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని కూడా ఆయన తెలిపారు. కుంభమేళాకు రైల్వే శాఖ 16000 ప్రత్యేక రైళ్లు నడిపింది. ఉత్తర్‌ప్రదేశ్ రోడ్‌వేస్ 8850 బస్సులను నడిపింది. కుంభమేళాలో అనేక వసతులు కల్పించడానికి వివిధ రంగాల శ్రామికులు విశేషంగా కృషి చేశారు.



## నేను మోదీ రాజకీయవారసుడిని కాను

తాను ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ వారసుడి గా కన్నా.. ప్రజాసేవకే అంకితం అవుతానని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. తాను ఎవరికీ వారసుడిని కానని ఆయన అన్నారు. ఢిల్లీ కి ఉన్నతపదవికి వెళ్లే కన్నా.. గోరఖ్ పూర్ కు వెళ్లేందుకే తాను ఇష్టపడతానని యోగి వివరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే ఇష్టపడతానని, ప్రజలకు సేవచేయడమే తన కర్తవ్యంగా భావిస్తానని యోగి అన్నారు..ఇండియా టుడే నిర్వహించిన కాంక్లేవ్ లో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.బీజేపీలో మీ రాజకీయ భవిష్యత్ ఏమిటన్న ప్రశ్నకు.. నేను ఎవరికీ వారసుడిని కాను. నేను యోగిని. భరతమాత సేవకుడిని. ఉత్తరప్రదేశ్ ప్రజలకు సేవ చేసే బాధ్యతలు నాకు అప్పగించారు. శక్తి వంచన లేకుండా నేను నా విధులను నిర్వహిస్తున్నానని యోగి స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తనకు పార్టీ అవకాశం ఇస్తే.. తాను ఢిల్లీ కన్నా..గోరఖ్ పూర్ మఠానికి వెళ్లిపోతానని ఆదిత్యనాథ్ అన్నారు. గోరఖ్ పూర్ కు తిరిగి వెళ్లిపోయేందుకే తాను ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని.. అదే మరో సారి స్పష్టం చేస్తున్నానని యోగి వివరించారు. మహా కుంభమేళాలో జనవరి 29న జరిగిన తొక్కిసలాటలో 30 మంది మరణించారని, తెలిపారు. తమ ప్రభుత్వం మరణాల సంఖ్యను దాచి పెడుతోందని వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు.2027లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని యోగి ధీమా వ్యక్తం చేశారు.

ఆ ఎన్నికలు 80–20 కాగలవని అన్నారు. .అంటే బీజేపీ 80 శాతం సీట్లు మిగతావారు 20 శాతం పొందగలరని పరోక్షంగా చెప్పారు.

## నితీశ్‌తో మళ్లీ చేతులు కలిపేది లేదు

బీహార్ ముఖ్యమంత్రి, జెడి (యు) అధ్యక్షుడు నితీశ్ కుమార్‌తో తిరిగి పొత్తు పెట్టుకునే అవకాశం ఉందా అని మీడియా ప్రశ్నించినప్పుడు ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. నితీశ్ నిరుడు ఆర్‌జెడితో పొత్తు తెంచుకుని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎకు తిరిగి వచ్చిన విషయం విదితమే. 'ఎన్‌డిఎ రిజర్వేషన్లను హరిస్తోంది' అనే ఆరోపణపై ఆర్‌జెడి పాట్నాలో నిర్వహించిన ధర్నా అనంతరం బీహార్ మాజీ ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మీడియా గోష్ఠిలో మాట్లాడారు. తన మాజీ బాస్, జెడి (యు) అధిపతితో అసెంబ్లీ ఎన్నికలకు ముందు చేతులు కలిపే అవకాశం ఉందా అని మీడియా ప్రశ్నించినప్పుడు తేజస్వి సమాధానంగా 'మేము ఎందుకు చేతులు కలుపుతాం? ఇప్పుడు ఉన్న సమస్య నుంచి దృష్టి



మళ్లించే యత్నం ఎందుకు చేస్తున్నారు' అని ఎదురు ప్రశ్నించారు. ఇటీవలే 74వ ఏట ప్రవేశించిన నితీశ్ ఎన్నికల తరువాత బిజెపి నాయకత్వం మార్పునకు ఒత్తిడి తీసుకురావచ్చునని భయపడుతున్నారని, తిరిగి పొత్తు 'ఆఫర్'తో ఆర్‌జెడి ఆ పరిస్థితిని సద్వినియోగం చేసుకోగలదని ఒక వర్గం మీడియాలో ఊహాగానాలు సాగుతున్నట్లు తేజస్వి దృష్టికి తీసుకువచ్చారు. అయితే, మామూలుగా మృదువుగా మాట్లాడుతుండే తేజస్వి యాదవ్ 'ఎవరి నుంచీ ఎటువంటి ఆఫరూ లేదు. నా పార్టీలో ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూజీకి, నాకు మాత్రమే పొత్తులపై ఏ నిర్ణ యమైనా తీసుకునే అధికారం ఉంది. దయచేసి వ్యర్థపు మాటలు మాట్లాడకండి' అని కటువుగా అన్నారు.

# చక్కని ఆరోగ్యం

## సపోటాలో ఇంత మ్యాటరుందా..



సపోటాలు భారత్ చెందిన పండ్లు కావు. ఇవి మధ్య అమెరికా, మెక్సికోకు చెందిన ఉష్ణమండల పండు. అయినా కూడా భారతీయ మార్కెట్లలో ఇవి ఎక్కువగా దొరుకుతుంటాయి. వీటిని తినడానికి చాలా మంది ఇష్టపడరు. గోధుమ రంగులో, నోట్లో వేసుకోగానే కరిగిపోయే ఈ పండులో ఎన్నో ప్రయోజనాలున్నాయి. వీటి గురించి కచ్చితంగా ఈ విషయాలను తెలుసుకుని తీరాలి. సపోటా పండ్లు ఎనర్జీకి పవర్ హౌజ్ లాంటివంటారు. శరీరంలో నిస్సత్తువ ఆవహించినప్పుడు బలహీనంగా ఉన్నప్పుడు రెండు లేదా మూడు సపోటా పండ్లను తింటే శరీరం వెంటనే శక్తిని పుంజుకుంటుంది. వీటికి అంత పవర్ ఉంది. ఈ పండ్లలో పిండిపదార్థాలు, మాంసకృత్తులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కానీ, ఈ చెట్టు అన్ని ప్రాంతాల్లో పెరగదు. ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతుంది. మొట్టమొదటగా స్పానిష్ రాజులు పిలిప్పీన్స్‌లో సపోటా తోటల పెంపకాన్ని మొదలు పెట్టారట. సపోట కాయలు చెట్టుకు ఉన్నప్పుడు పండవు. ఇదే వీటిలో ఉండే స్పెషాలిటీ. కోసిన తర్వాతనే పండుతాయి. మన రోజూవారి ఆహారంలో తగినంత ఫైబర్ లేకపోవడం వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తుంటాయి. మలబద్ధకం అందులో ప్రధానమైంది. సపోటాల్లో ఫైబర్ కావలసినంత దొరుకుతుంది. ఒక్కో పండులో దాదాపు 9 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగు పరిచి గట్ ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. సాధారణంగా ఈ పండ్లు వేసవిలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎండాకాలం రాగానే డీహైడ్రేషన్ కారణంగానో లేక అధిక ఉష్ణోగ్రతల వల్లనో నీరసం నిస్సత్తువ కమ్మేస్తుంటాయి. అలాంటప్పుడు రెండు సపోటాలను తిన్నారంట ఇక వెంటనే హుషారుగా మారిపోతారు. ఎవరైతే జీర్ణాశయానికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారో వారికి ఇదొక మంచి ఔషధంలా పనిచేస్తుంది. ఇందులో టానిన్లు, ఫాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు తగ్గిస్తాయి. సపోటాలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఇది గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్నితగ్గిస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు రక్తప్రసరణను ఆరోగ్యంగా ఉంచడం వల్ల కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. సపోటాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. వీటి రుచి కూడా గొప్పగా ఉంటుంది. అందుకని వీటిని మోతాదు మించి తీసుకుంటే అనర్థాలే వస్తాయి. సపోటాలను అదేపనిగా తినడం మంచిది కాదు. దీని వల్ల అజీర్ణంతో పాటు పొట్ట ఉబ్బరం సమస్య కూడా వస్తుంది.

## ఆరోగ్యానికి అమృతం ఈ పండు..



అవకాడో తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. నేటి కాలంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యను వదిలించుకోవడానికి ఇది ఎంతో సహాయపడుతుందని అంటున్నారు. అవకాడో పండు గురించి చాలా మందికి తెలియదు? ఈ పండు రుచితో పాటు ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా కలిగి ఉంటుంది. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, దాని ఆరోగ్యకరమైన లక్షణాల కారణంగా చాలా మంది ఎంత ఖరీదైనా కొనుగోలు చేస్తున్నారు. అవకాడో పండులో అమృతం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సైతం అంటున్నారు.

పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అధ్యయనాలు రుజువు చేశాయి. అంతేకాకుండా నేటి కాలంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యను వదిలించుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది. సాధారణంగా ఆరోగ్యం బాగుంటే ఆసుపత్రికి దూరంగా ఉండవచ్చు. ఇది జరగాలంటే మన ఆహార ఎంపికలు సరిగ్గా ఉండాలి. అప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అటువంటి ఆరోగ్యకరమైన ఆహారాల జాబితాలో అవకాడో ఒకటి. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్లు, ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇందులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఇ, ఫోలేట్, ఫైబర్ ఉంటాయి. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది. అందుకే అవకాడో క్రమం తప్పకుండా తినాలని సూచిస్తుంటారు వైద్యులు. అవకాడోలో లభించే పోషకాలు, ఫైబర్ కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అవకాడోలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆకలిని తగ్గించడం ద్వారా అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీని వల్ల బరువు అదుపులో ఉంటుంది. ఊబకాయాన్ని తగ్గిస్తుంది. క్రమంగా మీరు స్లిమ్‌గా మారవచ్చు.


## కీళ్లనొప్పులకు అద్భుత ఆయుర్వేదం..!



ఆయుర్వేదంలో తమలపాకులకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ ఆకులలో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రిబోఫ్లేవిన్, కెరోటిన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తమలపాకులను నమలడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నట్లే, వాటిని నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు సులభంగా తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మంది భోజనం తర్వాత తమల ఆకులు తినడం ఒక సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. ఇది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, దీని వెనుక చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అంతే కాకుండా తమలపాకులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయని, ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే ఆయుర్వేదంలో తమలపాకులకు ప్రత్యేక స్థానం ఇచ్చారు మన పూర్వికులు. ఈ ఆకులలో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రిబోఫ్లేవిన్, కెరోటిన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తమలపాకులను నమలడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నట్లే, వాటిని నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి సులభంగా ఉపశమనం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మరి ఈ ఇంటి నివారణ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఇది ఏ సమస్యకు మంచిదో తెలుసుకోండి. పూర్తి సమాచారం ఇక్కడ ఉంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది:

తమలపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. తమలపాకులను నీటిలో మరిగించి తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. తమలపాకులు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇవి ఎంతో మేలు చేస్తాయి. తమలపాకులను నీటిలో మరిగించి త్రాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అందువల్ల, ఇది డయాబెటిస్ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తమలపాకులు శరీరాన్ని విషరహితం చేసి చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. కాబట్టి, ఈ నీటిని ప్రతిరోజూ తాగవచ్చు. దీనివల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. అలాగే తమలపాకులను నీటిలో మరిగించి తాగడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే దీనిలోని శోథ నిరోధక లక్షణాలు నొప్పిని తగ్గించే శక్తిని కలిగి ఉంటాయి. తమలపాకులను వేడి నీటిలో మరిగించి తాగడం వల్ల గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. తమలపాకులు నోటి దుర్వాసన నుంచి కూడా ఉపశమనాన్ని అందిస్తాయి. దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.


## వీటిని చిన్న చూపు చూడొద్దు..



ఆయుర్వేదంలో ఎండుద్రాక్ష (కిస్‌మిస్) లను అత్యుత్తమ సూపర్‌ఫుడ్‌లలో ఒకటిగా చెబుతారు.. దీనిలోని ఔషధగుణాలు ఎన్నో సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్ష రుచికరంగా ఉండటమే కాకుండా, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉన్నాయి.. దీనిలోని పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఆయుర్వేదంలో ఎండుద్రాక్ష (కిస్‌మిస్) లను అత్యుత్తమ సూపర్‌ఫుడ్‌లలో ఒకటిగా చెబుతారు.. దీనిలోని ఔషధగుణాలు ఎన్నో సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్ష రుచికరంగా ఉండటమే కాకుండా, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉన్నాయి.. దీనిలోని పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.. నానబెట్టిన ఎండుద్రాక్షలు తినడం అమృతం కంటే తక్కువ కాదని మీకు కూడా తెలుసు అందుకే తరచూ వైద్యులు, డైటీషియన్లు నానబెట్టిన కిస్‌మిస్ లను తీసుకోవాలని సూచిస్తుంటారు.. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల ఎన్నో సమస్యలు దూరమవుతాయని పేర్కొంటున్నారు. మీ జీర్ణవ్యవస్థ బలంగా ఉండాలని, మీ చర్మం మెరవాలని.. మీ శరీరం ఉత్సాహంగా ఉండాలని మీరు కోరుకుంటే, ఎండుద్రాక్షలను నీటిలో నానబెట్టి .. ఉదయాన్నే తినడం చాలా మంచిది.. ఆయుర్వేదంలో, ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందించే ప్రభావవంతమైన చికిత్సగా పరిగణిస్తారు. ఎండుద్రాక్షలో ఐరన్, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవి శరీరంలోని వివిధ భాగాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. ముఖ్యంగా మీరు జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే లేదా రక్త శుద్ధీకరణను మెరుగుపరచుకోవాలనుకుంటే, నానబెట్టిన ఎండుద్రాక్షలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో ఐరన్ ఉంటుంది.. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తహీనతకు చికిత్స చేయడానికి సులభమైన.. ప్రభావవంతమైన నివారణ. దీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ పరిస్థితి మెరుగుపడుతుంది.. శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.. తద్వారా జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్లు నివారించవచ్చు.. నానబెట్టిన ఎండుద్రాక్షలు రక్తపోటును సమతుల్యం చేయడంలో కూడా సహాయపడతాయి.. ఇది గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది.. ఇది అలసట, బలహీనతతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది శరీరంలో సమతుల్యతను కాపాడుతుంది.. బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. దీనితో పాటు, ఎండుద్రాక్ష తినడం వల్ల కాలేయం డీటాక్స్ కు సహాయపడుతుంది. దీని కారణంగా శరీరం నుంచి విష పదార్థాలు తొలగించబడి పిత్త దోషం సమతుల్యంగా ఉంటుంది. ఎండుద్రాక్షలను తినే పద్ధతి కూడా చాలా సులభం. రాత్రిపూట ఒక గ్లాసు నీటిలో 8–10 ఎండుద్రాక్షలను నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తినండి. అలాగే, మిగిలిన నీటిని త్రాగాలి. మీరు దీన్ని మరింత ప్రభావవంతంగా చేయాలనుకుంటే, మీరు దానికి నిమ్మరసం లేదా తేనె జోడించవచ్చు. నానబెట్టిన ఎండుద్రాక్షలు రుచికరమైనవి మాత్రమే కాదు.. శరీరాన్ని అంతర్గతంగా ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కూడా ఒక ఆదర్శవంతమైన ఎంపిక. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, మీరు మీ జీర్ణక్రియ, రక్తపోటును నియంత్రించడమే కాకుండా, శరీర రోగనిరోధక శక్తిని కూడా బలోపేతం చేయవచ్చు.

## పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా?





వైద్యుల నుంచి నిపుణుల వరకు అందరూ చెప్పేది.. ప్రతిరోజూ కనీసం ఒక సీజనల్ పండు తినాలని. విటమిన్లు ఎ, బి, సి, ఇ, కాల్షియం, ఇనుము నుంచి పొటాషియం వరకు పండ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో వివిధ రకాల పండ్లను చేర్చుకోవాలని చెబుతుంటారు. సీజన్‌ను బట్టి వివిధ రకాల పండ్లు మార్కెట్‌లో ప్రత్యక్షం అవుతాయి. ఖాళీ కడుపుతో నీరు తాగాలి.. కడుపు నిండుగా పండ్లు తినాలని పెద్దలు చెబుతుంటారు. వైద్యుల నుంచి నిపుణుల వరకు అందరూ చెప్పేది.. ప్రతిరోజూ కనీసం ఒక సీజనల్ పండు తినాలని చెబుతారు. విటమిన్లు ఎ, బి, సి, ఇ, కాల్షియం, ఇనుము నుంచి పొటాషియం వరకు పండ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో వివిధ రకాల పండ్లను చేర్చుకోవాలని చెబుతుంటారు. దాదాపు అన్ని పండ్లు వాటి స్వంత ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అవి అందించే పోషకాలు శరీరానికి చాలా కీలకం. అయితే చాలా మంది పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగుతుంటారు. ఈ పద్ధతి ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదని నిపుణులు అంటున్నారు. దీనివల్ల శరీరానికి వివిధ రకాల సమస్యలు వస్తాయట. పండ్లు తిన్న వెంటనే నీరు తాగితే జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. అజీర్ణం, ఆమ్లత్వం, అపానవాయువు వంటి సమస్యలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫలితంగా శరీరం పండ్ల పోషకాలను సరిగ్గా గ్రహించలేకపోతుంది. పూర్తి ప్రయోజనాలను కూడా పొందదు. ముఖ్యంగా పుల్లని పండ్లు తిన్న తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణక్రియకు అంతరాయం కలుగుతుంది. పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల జీర్ణక్రియ ప్రక్రియ నెమ్మదిస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మధుమేహానికి దారితీస్తుంది.

ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగకూడదని గుర్తుంచుకోవాలి. పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల శరీరంలో కఫం పెరుగుతుంది. ఇది దగ్గు, జలుబు, గొంతు నొప్పికి దారితీస్తుంది. పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగడం వల్ల దగ్గు వస్తుందని పెద్దలు చెప్పడం మీరు చాలాసార్లు వినే ఉంటారు. భోజనానికి అరగంట ముందు లేదా తర్వాత పండ్లు తినాలి.

## ఆహారం వల్ల మాత్రమే ఊబకాయం వస్తుందా..?



భారతదేశంలో.. 2050 నాటికి అధిక బరువు ఉన్నవారి సంఖ్య 45 కోట్లకు పెరిగే అవకాశం ఉందని వైద్య పత్రిక ది లాన్సెట్ నివేదికలో పేర్కొంది.. ఊబకాయం 25 ఏళ్లు పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొంది.. ఇంకా చిన్నారుల్లో కూడా ఊబకాయం కనిపిస్తుండటం ఆందోళన కలిగించే విషయం.. అయితే.. ఊబకాయం పెరగడానికి ఆహారం ఒక కారణమని భావిస్తారు. ప్రస్తుత కాలంలో ఊబకాయం పెను సమస్యగా మారుతోంది.. అన్ని ప్రమాదకర జబ్బులకు కారణం స్థూలకాయమేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ వైద్య పత్రిక ది లాన్సెట్ సంచలన నివేదికను ప్రచురించింది. 2050 నాటికి భారతదేశంలో 25 ఏళ్లు పైబడిన అధిక బరువు ఉన్నవారి సంఖ్య 45 కోట్లకు పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. 2050 నాటికి 62 కోట్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడే అవకాశం ఉన్న ఈ జాబితాలో చైనా అగ్రస్థానంలో ఉంది. ఊబకాయం పెరగడానికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లు, జీవనశైలి అని నివేదిక పేర్కొంది. భారతదేశంలో ఊబకాయం సమస్య గణనీయంగా పెరుగుతోందని లాన్సెట్ డేటా చూపిస్తుంది. ఇప్పుడు పిల్లలు కూడా దాని బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తంచేసింది. సాధారణంగా ఊబకాయానికి కారణం ఆహారపు అలవాట్లు, జీవనశైలి అని చెబుతారు.. కానీ ఇది ఒక్కటే కారణం కాదు. జన్యుశాస్త్రం, హార్మోన్లు కూడా ఊబకాయానికి కారణమని నిపుణులు అంటున్నారు. కొంతమందికి ఊబకాయానికి జన్యు సిద్ధత (Genetic predisposition) ఉండవచ్చు.. ఈ సమస్య తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుంది. దీని కారణంగా, వారి శరీర శక్తి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఆకలి పెరిగి ఊబకాయం పెరుగుతుంది. మీ కుటుంబంలో ఊబకాయం చరిత్ర ఉంటే.. మీకు ఊబకాయం (స్థూలకాయం) వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణుడు డాక్టర్ సమీర్ భాటి వివరిస్తున్నారు. ఇదంతా జన్యుశాస్త్రం వల్ల జరుగుతుంది. చాలా సందర్భాలలో, హార్మోన్ల వల్ల కూడా ఊబకాయం వస్తుంది. శరీరంలో లెప్టిన్ అనే హార్మోన్ ఉందని.. అది మీరు ఎప్పుడు తినాలో, ఎప్పుడు తినకూడదో మీ శరీరానికి తెలియజేస్తుందని డాక్టర్ భాటి వివరించారు. లెప్టిన్ పనితీరులో ఏదైనా తప్పు జరిగితే, అది తినడంపై నియంత్రణ కోల్పోవడానికి దారితీస్తుంది. ఫలితంగా ఊబకాయం పెరుగుతుంది. అదేవిధంగా, గ్రెలిన్ అనేది మీరు ఎప్పుడు తినాలో మీ శరీరానికి చెప్పే హార్మోన్. ఒక వ్యక్తి శరీరంలో గ్రెలిన్ పరిమాణం ఎక్కువగా ఉంటే, మీకు ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ది నేచర్ అనే మెడికల్ జర్నల్‌లో జరిపిన పరిశోధన ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 10 నుంచి 20 శాతం మందిలో ఊబకాయానికి కారణం జన్యుపరమైన, హార్మోన్లపరమైన కారణాలేనని డాక్టర్ భాటి వివరించారు. ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండవచ్చని తెలిపారు.

# సినిమా

## సాయి పల్లవి ఎప్పుడు కనిపిస్తుంది?



కథలను ఎంపిక చేసుకోవడమే కాదు వాటిలో తన అభినయంతో అలరిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది సహజ నటి సాయి పల్లవి. మలయాళ ప్రేమమ్ తో అదరగొట్టిన అమ్మడు తెలుగులో ఫిదా అంటూ మొదలు పెట్టి లేటెస్ట్ గా వచ్చిన తండేల్ వరకు సాయి పల్లవి సినిమాలో ఉంటే ఆ లెక్క వేరే అనేలా క్రేజ్ తెచ్చుకుంది. ప్రతి సినిమాలో తన పాత్రతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తూ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తుంది అమ్మడు. ఐతే తండేల్ తో సూపర్ హిట్ అందుకున్న సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఏం చేస్తుందో అని ఆడియన్స్ ఎగ్జైట్ అవుతున్నారు.

సాయి పల్లవి ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తుంది. అక్కడ ఏక్ దిన్, రామాయణం కథలతో అలరించబోతుంది. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక తప్పకుండా సాయి పల్లవి బాలీవుడ్ లో కూడా బిజీ అవుతుందని చెప్పొచ్చు. ఇక సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మళ్లీ ఇప్పుడప్పుడే చూడటం కష్టమని అనిపిస్తుంది. ఎందుకంటే ఆమెకు నచ్చే కథలు రావట్లేదని టాక్.సాయి పల్లవి ని ఊహించుకుని కథలు రాసే రేంజ్ కి ఆమె వెళ్లినా కొన్ని కథలు విన్నా కూడా అవి అంతగా ప్రభావం చూపించట్లేదని చెప్పి నో చెప్పేసిందట. అందుకే సాయి పల్లవి ఓకే చెప్పింది అంటే సినిమా సూపర్ హిట్ అన్నట్టే ఫిక్స్ అవ్వొచ్చు. ఇదిలా ఉంటే నితిన్ హీరోగా బలగం వేణు డైరెక్షన్ లో నెక్స్ట్ ఎల్లమ్మ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో టైటిల్ రోల్ లో సాయి పల్లవిని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు.దిల్ రాజు సినిమా కాబట్టి సాయి పల్లవి నో చెప్పే ఛాన్స్ లేదు. సో ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లే ఛాన్స్ ఉండగా నెక్స్ట్ ఇయర్ సాయి పల్లవిని తెర మీద చూసే ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ సాయి పల్లవి ఆ సినిమా చేయకపోతే మాత్రం ఆమెను తెలుగు తెర మీద మరింత లేట్ గా చూసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. నితిన్ తో సాయి పల్లవి ఇదివరకు కూడా ఈ కాంబో చేయాల్సింది కానీ కుదరలేదు. మరి ఎల్లమ్మకు సాయి పల్లవి సైన్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ లో తప్ప సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఎక్కడ కమిట్ అవ్వలేదు. మరి అమ్మడు ప్లానింగ్ ఎలా చేస్తుందో కానీ అమ్మడి ఫ్యాన్స్ మాత్రం సాయి పల్లవి ఎంత త్వరగా సినిమా చేస్తే అంత త్వరగా చూసేయాలని ఆసక్తిగా ఉన్నారు.



తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు

## నాగ చైతన్య మరో ప్రేమకథ?



తండేల్ తో సూపర్ సక్సెస్ అందుకున్నాడు అక్కినేని హీరో నాగ చైతన్య. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విషయంలో ముందు నుంచి అంచనాలు ఉన్నాయి. ఐతే వాటికి తగినట్టుగానే సినిమా ఉండటంతో సినిమా సూపర్ హిట్ అందుకుంది. ముఖ్యంగా నాగ చైతన్యని 100 కోట్ల క్లబ్ లో నిలబెట్టింది తండేల్ సినిమా. సినిమాలో చైతన్య, సాయి పల్లవి జోడీ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. తండేల్ తర్వాత నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు.

నాగ చైతన్యతో కార్తీక్ దండు మరో థ్రిల్లింగ్ కథతో రాబోతున్నాడని తెలుస్తుంది. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుండగా చైతు నెక్స్ట్ సినిమా ప్లానింగ్ కూడా సెట్ రైట్ అవుతున్నట్టు తెలుస్తుంది. నాగ చైతన్య కార్తీక్ దండు సినిమా తర్వాత మరోసారి ప్రేమకథతో రాబోతున్నాడని టాక్. ఈమధ్యనే ఒక డైరెక్టర్ చెప్పిన కథకు నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.అక్కినేని హీరోలు లవ్ స్టోరీస్ తీస్తే ఆ లెక్క వేరేలా ఉంటుంది. ఇప్పటికే చైతన్య కెరీర్ లో ఎన్నో లవ్ స్టోరీస్ చేశాడు. నెక్స్ట్ లవ్ స్టోరీ కూడా బాగుంటుందని అంటున్నారు. అంతేకాదు సినిమా ప్రేమ కథ అయినా అన్ని వర్గాల ఆడియన్స్ మెప్పించేలా కథ కథనాలు ఉంటాయని అంటున్నారు. తండేల్ సినిమాతో కెరీర్ లో కొత్త ఉత్సాహం తెచ్చుకున్న చైతన్య ఎలాంటి సినిమా అయినా సరే కష్టపడితే తప్పకుండా ప్రతిఫలం సాటిస్ఫైడ్ గా ఉంటుందని ప్రూవ్ చేశాడు.అందుకే ఇక చేయబోయే సినిమాలకు కూడా అదే ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యాడు. కార్తీక్ దండు సినిమా కూడా థ్రిల్లర్ జోనర్ లో పాన్ ఇండియా అటెంప్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా గురించి కూడా స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమాటోగ్రఫీ, సౌండింగ్ అంతా కూడా ఈ సినిమాకు వేరే లెవెల్ లో ఉండబోతాయని అంటున్నారు.సినిమాలే కాదు నాగ చైతన్య వెబ్ సీరీస్ లతో కూడా సర్ ప్రైజ్ చేస్తున్నాడు. ధూత సీరీస్ తో సూపర్ సక్సెస్ అందుకున్న చైతన్య ఆ సీరీస్ సీజన్ 2 లో కూడా అదరగొట్టబోతున్నాడు. అక్కినేని హీరోల్లో ఫ్యాన్స్ ని సినిమా వెంట సినిమాతో అలరిస్తూ ఆడియన్స్ కి దగ్గర అవుతున్నాడు నాగ చైతన్య.



కృతి శెట్టి గ్లామర్ లుక్స్


## ఆ సినిమా నేనెందుకు చేయలేదా అని బాధపడుతున్నా: కిరణ్ అబ్బవరం




క సినిమాతో కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్నాడు టాలీవుడ్ యంగ్ టాలెంట్ కిరణ్ అబ్బవరం. ఎవరూ ఊహించని క్లైమాక్స్ తో ఆడియన్స్ ను కట్టిపడేసిందా చిత్రం. క తర్వాత కిరణ్ నుంచి వస్తున్న సినిమా దిల్ రూబా. వాస్తవానికి క సినిమా కంటే ముందే దిల్ రూబా సినిమా రావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల క ను ముందు రిలీజ్ చేశారు.ఇప్పుడు దిల్ రూబా రిలీజ్ కు రెడీ అయింది. మార్చి 14న దిల్ రూబా ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వకరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో రుక్సార్ ధిల్లాన్ హీరోయిన్ గా నటించగా, ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, సాంగ్స్, ట్రైలర్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్ర ప్రమోషన్స్ లో కిరణ్ సినిమా గురించి, తన వ్యక్తిగత విషయాల గురించి పలు ఆసక్తికర అంశాలను వెల్లడించాడు. అయితే కిరణ్ ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు నిర్మాతగా కూడా సినిమాలు తీస్తాడనే విషయం తెలిసిందే. క సినిమా కూడా అతని సొంత బ్యానర్ లో రూపొందిన సినిమానే. ఇక అసలు విషయానికొస్తే కిరణ్ ప్రస్తుతం తన సొంత బ్యానర్ లో ఓ సినిమాను రూపొందిస్తున్నాడట. ఆ సినిమా గురించి చాలా ఎగ్జైట్ అవుతున్నాడు కిరణ్.ఆల్రెడీ ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ చాలా సైలెంట్ గా జరుగుతుందని త్వరలోనే అనౌన్స్‌మెంట్ ఉండే అవకాశముందని చెప్పిన కిరణ్, కొన్నాళ్ల కిందట విన్న ఒక కథ తనకు బాగా నచ్చిందని, తన బ్యానర్ లో చేయడానికి బావుంటుందనిపించి దాదాపు ఏడాదిన్నరగా దానిపై వర్క్ చేసి సినిమాను ఓకే చేశామని సెట్స్ పైకి తీసుకెళ్లామని, కానీ మధ్యలో తమ టీమ్ మొత్తం క సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమాకు బ్రేక్ వచ్చిందని తెలిపాడు.పీరియాడిక్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం కుప్పంలో తీశారని, తెలుగు, తమిళం, కర్ణాటక అంతా బ్లెండ్ అయిన ఫ్లేవర్ లో సినిమా ఉంటుందని, ఆ కథ తనకు చాలా నచ్చిందని, సినిమాకు సంబంధించిన కొంత ఫుటేజ్ కూడా చూశానని, చాలా బాగా వచ్చిందని చెప్పిన కిరణ్, ఆల్మోస్ట్ షూటింగ్ అయిపోయిందని చెప్పాడు. అంతేకాదు, ఆ సినిమా తానెందుకు చేయలేకపోయానా అని బాధపడుతున్నానని, అంత బాగా ఆ సినిమా కథకు తాను కనెక్ట్ అయ్యానని కిరణ్ చెప్పుకొచ్చాడు. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? ఎవరు నటిస్తున్నారనే విషయాన్ని మాత్రం కిరణ్ రివీల్ చేయలేదు.

# సమాఖ్య పాలనకు పునర్విభజన సవాళ్లు

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగిన నాటి నుంచి, రాష్ట్రాల మెడపై ఒక కత్తిలా వేలాడుతోంది. రాజ్యాంగ అధికరణలు 81, 82 తేటతెల్లమైన భాషలో సుబోధకంగా ఉన్నాయి: 'ఒక పౌరుడు, ఒక ఓటు' అనే సూత్రాన్ని అవి చేర్చుకున్నాయి. లోక్‌సభ సభ్యుల సంఖ్య వివిధ రాష్ట్రాల నుంచి ప్రత్యక్ష ఎన్నిక విధానం ద్వారా ఎన్నికయ్యే సభ్యులు 530కి మించకూడదని, కేంద్ర పాలిత ప్రాంతాలు ఎన్నుకునే వారి సంఖ్య 20కి మించకూడదనే పరిమితులను రాజ్యాంగ అధికరణ నిర్దేశించింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికైనవారు 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ఇలా ఉంది: 'ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలి'. ఈ అధికరణానికి సంబంధించి 'జనాభా' అంటే ఆఖరుసారిగా జనాభా లెక్కలు జరిగి, అధికారికంగా ప్రకటించబడిన జనాభా అని అర్థం. అధికరణ 81 ప్రకారం ప్రతి జనాభా గణన అనంతరం ఒక రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించవలసి ఉన్నది. అయితే ఈ ప్రక్రియకు 2026 సంవత్సరం దాకా విరామం పాటించాలి. ఈ కారణంగా వివిధ రాష్ట్రాలకు కేటాయించిన సీట్ల సంఖ్యను 1971 జనాభా గణన ననుసరించి నిర్ధారించిన రీతిలో స్తంభింపచేశారు. ఇది 'ఒక పౌరుడు, ఒక ఓటు' అనే సూత్రాన్ని ఉల్లంఘించడమే. 'ఒక పౌరుడు, ఒక ఓటు' అనేది ప్రజాస్వామ్య మౌలిక సూత్రం అనడంలో సందేహం లేదు. అయితే 1776లోనే అమెరికన్లు గ్రహించినట్లుగా అది సమాఖ్య సూత్రానికి విరుద్ధమైనది. ఈ వైరుధ్యానికి వారు ఒక పరిష్కారాన్ని కనుగొన్నారు. అది గత 250 సంవత్సరాలుగా వారికి బాగా ప్రయోజనకరంగా ఉన్నది. వారు నిర్దిష్ట కాల వ్యవధుల్లో మొత్తం 50 రాష్ట్రాల్లో ప్రతి రాష్ట్రానికి కాంగ్రెస్ దిగువ సభ ప్రతినిధుల సభలో కేటాయించే సీట్ల సంఖ్యను ఆ రాష్ట్ర జనాభా సంఖ్య ప్రాతిపదికన పునర్ నిర్ధారిస్తూ వస్తున్నారు. అయితే ఎగువసభ సెనేట్‌లో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యం (ఇద్దరు సభ్యుల చొప్పున) కల్పిస్తున్నారు. అమెరికా వలే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ, సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారు. పునర్విభజన, సీట్ల పునర్ నిర్ధారణతో దక్షిణాది రాష్ట్రాలు అమితంగా నష్టపోతాయి. వాటి మొత్తం సీట్ల సంఖ్య 129 నుంచి 103కు తగ్గిపోనున్నది. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడమంటే జననాల రేటును తగ్గించి జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలను 'శిక్షించడమే' అవుతుంది. జనాభా నియంత్రణ అనేది గత అర్థ శతాబ్దిగా, ఇప్పటికీ కూడా, మన జాతీయ లక్ష్యంగా ఉందన్న విషయాన్ని విస్మరించకూడదు. ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా దక్షిణాది రాష్ట్రాల వాణి పెద్దగా విన్పించడం లేదు. మరి ఆ సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం శ్రద్ధగా పట్టించుకుంటుందా? దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీ నిరర్థకమైనది. జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం హామీ ఇవ్వకపోవడం గమనార్హం. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా వాటి సమస్యల పరిష్కారం పట్ల ఉపేక్ష మరింతగా పెరుగుతుంది. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణలో కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించకపోవడమూ, కొన్ని రాష్ట్రాల సీట్ల సంఖ్యను పెంచడమూ జరగాలంటే లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. బహుశా దీన్ని దృష్టిలో ఉంచుకునే కాబోలు లోక్‌సభ కొత్త భవనాన్ని 888 మంది సభ్యులకు సరిపోయే విధంగా రూపకల్పన చేసి నిర్మించారు. ఇది ఒక విధంగా 'ఒక పౌరుడు, ఒక ఓటు' సూత్రానికి కట్టుబడి ఉన్నందుకు చెల్లిస్తున్న భారీ మూల్యం. అలాగే జననాల రేటును తగ్గించి, జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్ల సంఖ్యను తగ్గించడం కూడా ఎంతమాత్రం అంగీకారయోగ్యం కాదు. జననాల రేట్లు తక్కువగా ఉన్న రాష్ట్రాలు లోక్‌సభలో ప్రభావశీలత పరంగా నష్టపోతాయిబీ జననాల రేట్లు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లబ్ధి పొందుతాయి. ఒకవైపు అధికరణలు 81, 82 ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన, ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండడమూ, మరోవైపు జనాభా ప్రాతిపదికన పునర్విభజన, పునర్ నిర్ధారణకు దక్షిణాది రాష్ట్రాలు ససేమిరా అనడం కొనసాగిన పక్షంలో కేంద్రం, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలు తీవ్రమవుతాయి. వాటి పర్యవసానాలు మన సమాఖ్య వ్యవస్థకు చాలా ప్రమాదకరంగా పరిణమిస్తాయి. ఈ సమస్యను సామరస్యపూర్వకంగా



# దిగంబర కవిత్వంపై గిన్స్‌బర్గ్ ప్రభావం




1960 నుంచి 1975 మధ్య కాలంలో ప్రపంచ సాహిత్యంలో దాదాపు పది తిరుగుబాటు ఉద్యమాలు సంభవించటానికి కారణం నాటి సామాజిక పరిస్థితులే. 'బీట్ జనరేషన్', 'గ్రే జనరేషన్', 'యాంగ్రీ యంగ్‌మెన్ మూమెంట్', 'ఫ్లూండెడ్ యూత్', 'ప్రోవో మూమెంట్', 'హంగ్రీ జనరేషన్', 'ప్రొటెస్ట్ లిటరేచర్', 'దిగంబర కవిత్వం', 'బండయా కవిత్వం'... ఈ ఉద్యమాల్లోంచి ఉబికివచ్చిన కవిత్వమంతా ఒక బలమైన తాత్విక భూమికతో, విశ్వమానవ శ్రేయస్సు కోసం ఆవేదనతో రాసిన కవిత్వం.

సంక్లిష్టమైన ఇరవయ్యవ శతాబ్దపు ఆధునిక మనిషి ఆధ్యాత్మిక, మానసిక అణచివేతలను కవిత్వంలో వ్యక్తం చేసిన అత్యంత ఆధునిక అర్బన్ పొయెట్ అలెన్ గిన్స్‌బర్గ్. అమెరికాలో 1950ల బీట్ జనరేషన్‌లో అతను ఒక సాహిత్య సంచలనం. బీట్ కవిత్వ ఉద్యమంలోను, ఆ తర్వాత 1960ల హిప్పీ ఉద్యమంలోను కీలకపాత్ర పోషించాడు. తత్వశాస్త్రం, ముఖ్యంగా అస్తిత్వవాదం చేత ప్రభావితుడు. కవిత్వ అభివ్యక్తిలో మార్మికవాది.

మానవతావాదం, ఘాటైన పదజాలం, ఇతివృత్తపరంగా అధిక్షేపం... ఈ కోణాల్లోంచి చూసినప్పుడు అలెన్ గిన్స్‌బర్గ్ కవిత్వానికీ, తెలుగులో దిగంబరకవుల కవిత్వానికి కొంత సామ్యం కనినిపిస్తుంది. గిన్స్‌బర్గ్ 1962లో ఇండియాలో పర్యటించి 'ఇండియన్ జర్నల్' అనే గ్రంథాన్ని వెలువరించడమే గాక, ఆ పర్యటనలో పశ్చిమ బెంగాల్ వెళ్ళి హంగ్రీ జనరేషన్ కవులైన మలయ్ రాయ్ చౌదరి, సమీర్ రాయ్ చౌదరి, ఉత్పల్ కుమార్ బసులకు ప్రేరణ అందించాడు.

తెలుగులో దిగంబరకవులుగా దూసుకొచ్చిన ఆరుగురు నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు, మహాస్వప్న, భైరవయ్యలు 1965లో మొదటి కవిత్వ సంపుటిని, 1966లో రెండవ, 1968లో మూడవ కవిత్వ సంపుటాలను వెలువరించారు. ఈ మూడు సంపుటాల్లోని కవిత్వం వెనుకా గిన్స్‌బర్గ్ స్ఫూర్తి కనిపిస్తుంది.

మొదటి సంపుటిలో దిగంబర కవితోద్యమ ఉద్దేశ్యాన్ని ఆ కవులు ఇలా చెబుతారు: "ఈ దేశంలో, ఈ గోళంలో ఊపిరిపీల్చే ప్రతిమనిషి ఉనికి కోసం తపనపడి అతడి భావిని చూసి వెక్కి వెక్కి ఏడ్చి, పిచ్చి ఎత్తి ప్రవచించిన కవిత. మేం 'దిగంబరులం'. మంచి కోసం, మనిషి లోని నిప్పు లాంటి నిజమైన మనిషి కోసం, కపటం లేని చిరునవ్వులు చిందే సమాజం కోసం, అహోరాత్రులు ఆరని అగ్నిలో నడిచిన ఆత్మల లోంచి పలుకుతున్న గొంతుకలం."

బీట్ కవులు, దిగంబరకవులు ఒకే తాత్వికచింతనతో కవిత్వసృజన చేసినప్పటికీ దిగంబర కవులు బీట్ కవులచే ప్రభావితులై కవిత్వం రాశారా లేదా అనేది చర్చనీయాంశం. బీట్ జనరేషన్ తర్వాతి కాలంలోనే దిగంబరకవిత్వోద్యమం వచ్చినందున ఎంతో కొంత ప్రభావం ఉండివుంటుందని భావించవచ్చు.

ఇతర బీట్ కవుల కంటే గిన్స్‌బర్గ్ కవిత్వం తీవ్రమైన %జూశీవ్ఱఎ టశీతీషెవ%తో ఉండి పాఠకుల్ని, విమర్శకుల్ని షాక్‌కు గురి చేసింది. అమెరికన్ జీవితం లోని అవినీతిని, క్రూర విషాదకర అమానవీయ సంఘటనల్ని తన కవిత్వం ద్వారా వ్యక్తపరిచి బీట్ కవుల కొత్త డీన్ (గురువు) అని ప్రశంశలందుకున్నాడు గిన్స్‌బర్గ్. తన కాలపు ఆధునికులు దేవుడి మీదనే కాదు, తమ మీద తాము కూడా నమ్మకం కోల్పోయి ఎలాంటి ఆధ్యాత్మిక విలువల్లేని యంత్రాల్లా జీవిస్తున్నారని వాపోతూ 'హౌల్' (పొలికేక/ ఊళ) అనే ఒక దీర్ఘకవితను సృజించాడు. ఆ కవిత ఇలా మొదలవుతుంది:

"నేను చూశాను–
పిచ్చితో నాశనమై, ఆకలితో, ఉన్మాదంతో నగ్నంగా
తెల్లవారుజామున నీగ్రో వీధుల్లో తిరిగే నా తరం మేధావుల్ని...
రాత్రియంత్రాల నక్షత్రపు వెలుగులో
పురాతన స్వర్గపు తలంపులతో
దేవదూతల ముఖాలతో తిరిగే అతిస్వేచ్ఛావాదుల్ని
పేదరికంతో, చిరిగిపోయిన బట్టలతో జీవంలేని కళ్ళతో...
ఎత్తయిన చల్లటి నీటిగదుల్లో అతీంద్రియచీకట్లో ధూమపానం చేస్తున్నవారిని...
వెర్రితో కపాలాలకిటికీలపై అశ్లీలకవితల్ని
ప్రచురించినందుకు అకాడెమీల నుండి బహిష్కరింపపడ్డవారిని...
అపరిశుభ్రమైన గదుల్లో అర్ధనగ్నంగా డబ్బును
చెత్తబుట్టల్లో తగులబెట్టి, గోడల్లోంచి బీభత్సాన్ని వింటున్నవాళ్ళని..."

1956లో 'హౌల్' మహాకావ్య ప్రచురణతో గిన్స్‌బర్గ్ అమెరికాను దిగ్భ్రమకు గురిచేశాడు. అమెరికా సమాజం తన యువతరాన్ని ఎలా నాశనం చేసిందో భావగర్భితంగా వ్యక్తం చేసే ఈ కవితను అమెరికా ప్రభుత్వం నిషేధించింది. 'హౌల్' కవిత అమెరికాలో వ్యవస్థీకృత యాంత్రిక నాగరికతకు వ్యతిరేకంగా రాసిన మొట్టమొదటి నిరసన కవిత.

గిన్స్‌బర్గ్ లాగే దిగంబర కవి నగ్నముని కూడా సమాజంలో రోజురోజుకు దిగజారిపోతున్న విలువలను, ఆధునికమానవుని దుస్థితిని చూసి భరించలేని బాధతో 'జైల్లో సముద్రం' అనే అధివాస్తవిక కవిత రాశాడు. అందులో:– "మనిషిని మనిషిగా/ ఈ కృత్రిమ దుస్తుల్ని విప్పేసి/ నగ్నంగా నిశ్చలంగా సజీవంగా సాక్షాత్తు మానవుడిగా మట్టిలో పుట్టి మట్టిలో ఎదిగే/ మానవతా నక్షత్రం..." అని అంటాడు. నగ్నముని భాషలోను, కవిత్వతీవ్రతలోను, సామాజిక సంఘటనలకు ప్రతిస్పందించే గుణంలోను గిన్స్‌బర్గ్‌ను పోలి ఉంటాడు. ఈ ఇరువురి కవిత్వంలో ప్రవాహగుణం ప్రస్ఫుటం.

గిన్స్‌బర్గ్ లాగే నగ్నముని కూడా కవిత్వంలో అత్యంత జుగుప్సాకరమైన భాషను వాడి తీవ్ర విమర్శలకు గురయ్యాడు. 'కొజ్జాల కామకేళి చూస్తున్నాను' అనే కవితలో: "అశ్లీలం పలుకుతోంది దిగంబరాక్షరం అంటున్నావు సిగ్గులేకుండా/ నీ మెదడు పురుగు తినేసింది/ నీ చర్మం కుళ్లిపోయింది/ నీ అవయవం పుచ్చిపోయింది..." అంటాడు.

సమాజమే వ్యక్తులను పనికిరానివాళ్ళుగా చేస్తుందని ఆరోపిస్తూ, యువత దిగజారడానికి కారణమైన సమాజంపై గిన్స్‌బర్గ్ లాగే దిగంబరకవులు తమ ఆగ్రహాన్ని, ఆవేదనను తీవ్రస్వరంతో వ్యక్తపరుస్తారు. మహాస్వప్న 'గ్లానిర్భవతి భారతః' అనే కవితలో "మానవత రెండు కళ్ళు మూసుకు పోయినప్పుడు/ విప్పుకుంటున్న మూడో కన్నునై/ కాలం వాయులీనం మీద కమానునై/ చరిత్ర నిద్రా సముద్రం మీద తుఫానునై/ నేను వస్తున్నాను దిగంబర కవిని..." అంటాడు. 'చెరచబడ్డగీతాన్ని' అనే కవితలో మరో దిగంబర కవి భైరవయ్య మనుషులు యాంత్రిక జీవన విధానాలకు దూరంగా ఉండాలని గిన్స్‌బర్గ్ లాగే ఉద్బోధిస్తాడు: "నేను చెరచబడ్డ గీతాన్ని/ నగ్నంగా నడివీధిలో కాటేసిన భూతాన్ని/ స్వార్థపు కాంక్రీటు తొడలమధ్య/ నలిపివేయబడ్డ రాగాన్ని." ఈ కవితలోని 'నేను' అన్న మాట మానవత్వాన్ని, సమాజాన్ని, కవిత్వాన్ని, మనిషిని సూచిస్తుంది. మానసిక దిగంబరత్వం కోసం నిత్యసచేతన ఆత్మస్ఫూర్తితో జీవించడమే ఆశయంగా చెప్పుకున్న దిగంబరులు గిన్స్‌బర్గ్ లాగే తమ కావ్యరచనలో జీవితంలోని నిజాయితీని, సరళత్వాన్ని, యుగసందేశాన్ని, అనుభూతుల అభివ్యక్తిని ఊపిరిగా పీల్చగల ఆధునికమానవుని అస్తిత్వాన్ని ఆవిష్కరిస్తారు. నిఖిలేశ్వర్ 'ఆత్మయోని' అనే కవితలో– "దిగంబర కవితలో మరొకడు –మరొకడు/ నిండుగా నిజంగా ఊపిరి పీల్చేవాడు/ ఆత్మయోని నుండి పుట్టుకొస్తాడు" అంటాడు. చెరబండరాజు 'నా మనుష్య ప్రపంచంలోకి' అనే కవితలో "మంచి చచ్చి పుచ్చిన మానవతలో/ శవాలుగా మిగిలిన మనుషుల ఆశల చరమశ్వాసలుగా చూసి జాలిపడి/ వారి వెన్నుపూసలుగా మారి వారిని నిలబెడుతున్నాయి" అంటూ కవిత్వ నిబద్ధతకి నిలువెత్తు నిదర్శనమౌతాడు.

అప్పటివరకు చెలామణీలో ఉన్న కవిత్వ నిర్మాణ సూత్రాలను చెరిపేసి పొడవైన వాక్యాలు రాసిన అధివాస్తవిక కవి గిన్స్‌బర్గ్. ఛందోబద్ధ వాక్యనిర్మాణానికి తిరుగుబాటుగా 'హౌల్' మొదటి భాగంలో 75 పంక్తుల సుదీర్ఘ వాక్యాన్ని రాస్తాడు. అశ్లీల పదాలను కూడా కవిత్వీకరిస్తాడు. గిన్స్‌బర్గ్ లాగే అశ్లీలపదాల్ని కవిత్వంలో విస్తారంగా ఉపయోగించి వివాదాస్పదమైనారు దిగంబరకవులు. జుగుప్స కలిగించే సమాజాన్ని ప్రతిబింబించాలంటే అలాంటి భాషను, ప్రతీకల్నే వాడాలన్న దిగంబరుల వాదనను ఆరుద్ర, కొడవటిగంటి లాంటి కొద్దిమంది ప్రముఖులు సమర్థించారు. మానవుని ఉనికి కోసం తపనపడుతూ రాసిన కవిత్వమే కానీ తమ భాషలో జుగుప్స లేదంటాడు భైరవయ్య. "బూతును అస్పృశ్యంగా చూడడానికి మనలో ఉన్న ఒక రకమైన పిరికితనం కారణం. దిగంబర కవితలోని బూతుపదాల స్పందన సెక్స్ వైపుకు వెళ్ళనీయదు. సమాజాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించడమే దిగంబర కవిత".

అంతిమంగా గిన్స్‌బర్గ్ గానీ, దిగంబర కవులు గానీ తమ లక్ష్యాన్ని పూర్తిగా చేరుకోలేదు. బీట్ కవులు వ్యక్తిగత విభేదాల కారణంగా విడిపోగా, దిగంబరకవులు ఐదేళ్ల వరకు తమ నిరసన స్వరంతో కలిసి ప్రయాణం చేశారే కానీ ఆ తర్వాత ఆ ఉద్యమాన్ని కొనసాగించలేకపోయారు. వారు ఇతర తెలుగుకవుల్ని ప్రభావితం చేయలేక పోవడమే కాక, వారి అభిప్రాయాలతో, కవిత్వంతో పాఠకులు ఏకీభవించలేదని అర్థం చేసుకున్నారు. ఏ నిరసన కవైనా ప్రజల్లోకి చేరితే తప్ప ప్రభావవంతంగా ఉండలేడని గ్రహించి 1970లో విరసం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. దిగంబరోద్యమం దిగంబర కవులచే ప్రారంభించబడి వారితోనే ముగిసిందని చెప్పొచ్చు.

## బలహీనవర్గాలకు పెద్దపీట

**అమరావతి**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు తెదేపా అభ్యర్థులుగా బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మలను పార్టీ ఆదివారం సాయంత్రం ప్రకటించింది. వెనుకబడిన వర్గాలకు చెందిన ఇద్దరికి, ఎస్సీ సామాజికవర్గం నుంచి ఒకరికి అవకాశం కల్పించింది. మిత్రపక్షాలైన జనసేన, భాజపాలకు చెరో స్థానాన్ని కేటాయించింది. జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. నామినేషన్ల దాఖలుకు సోమవారం చివరి రోజు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. పొత్తు ధర్మంలో భాగంగా తెదేపా మూడు స్థానాలతో సరిపెట్టుకోవడం, పార్టీలో ఆశావహుల సంఖ్య భారీగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికకు ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృత కసరత్తు చేశారు. ప్రాంతాలు, సామాజికవర్గాలు, పార్టీకి అందించిన సేవలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. పదవీ విరమణ చేస్తున్న ఎమ్మెల్సీల్లో బీటీ నాయుడికి మాత్రమే మళ్లీ అవకాశం దక్కింది. యనమల రామకృష్ణుడు, అశోక్‌బాబు, దువ్వారపు రామారావులతో పాటు పదవికి రాజీనామా చేసిన జంగా కృష్ణమూర్తిలకు వివిధ సమీకరణాల దృష్ట్యా మళ్లీ అవకాశం కల్పించలేకపోయారు.

**ఆపత్కాలంలో అధినేత దూతగా**

పార్టీకి మొదటినుంచీ వెన్నెముకగా నిలిచిన బీసీ, ఎస్సీలకు ఎమ్మెల్సీ పదవుల్లోనూ తెదేపా అగ్ర ప్రాధాన్యమిచ్చింది. మూడు ప్రాంతాలకూ సమ ప్రాధాన్యమిస్తూ రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేసింది. వారిలోనూ ఓ మహిళకు చోటు కల్పించింది. కర్నూలు జిల్లాకు చెందిన బీటీ నాయుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన్ను కొనసాగించాలని నిర్ణయించింది. గత వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి, రాజమహేంద్రవరం జైల్లో ఉంచినప్పుడు.. న్యాయవాది కూడా అయిన బీటీ నాయుడు నిత్యం జైలుకి వెళ్లి ములాఖత్‌లో ఆయన్ను కలిసేవారు. అధినేత సందేశాన్ని పార్టీ నాయకులకు చేరవేసేవారు. అప్పట్లో అందించిన సేవలతోపాటు ఆయన సామాజికవర్గం నుంచి శాసనమండలిలో పార్టీ తరఫున ఇంకెవరూ లేకపోవడం కూడా కలిసొచ్చింది. మొదటినుంచీ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన బీద రవిచంద్ర యాదవ్.. తెదేపా సంస్థాగత వ్యవహారాల్లో, సార్వత్రిక ఎన్నికల సమయంలో క్రియాశీలకంగా పనిచేశారు. ప్రస్తుతం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. 2015 నుంచి 2021 మధ్య కూడా ఆయన ఎమ్మెల్సీగా పనిచేశారు.

**వైకాపాకు సవాలు విసిరిన గ్రీష్మ**

తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ముద్ర కనిపించింది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ లోకేశ్ టీం సభ్యులుగా ఉన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ప్రాతినిధ్యం దక్కిన యువనేత గ్రీష్మ.. మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన సీనియర్ నాయకురాలు కావలి ప్రతిభాభారతి కుమార్తె. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన గ్రీష్మ ఉన్నత విద్యావంతురాలు. 2014లో తెదేపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ పార్టీలో చాలా చురుగ్గా వ్యవహరిస్తున్నారు. 2019–24 మధ్య తెదేపా విపక్షంలో ఉండగా, వైకాపా నాయకుల దాష్టీకాల్ని, సామాజిక మాధ్యమాల్లో చేసే దాడుల్ని దీటుగా ఎదుర్కొన్నారు. పదునైన వ్యాఖ్యలతో వారిపై విరుచుకుపడుతూ ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. అప్పట్లో మహానాడు వేదికపై నుంచి వైకాపా నాయకుల్ని తొడగొట్టి సవాల్ చేశారు. అది పార్టీ శ్రేణుల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది. గ్రీష్మ ప్రయోగించిన భాషపై కొన్ని విమర్శలు వచ్చినా, ఆ శైలితోనే ఫైర్‌బ్రాండ్‌గా ముద్రపడ్డారు. తెదేపా అధికార ప్రతినిధిగా ఉన్న గ్రీష్మకు.. కూటమి అధికారంలోకి వచ్చాక తొలి విడతలోనే రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ పదవి దక్కింది ఇప్పుడు ఎమ్మెల్సీగా పదోన్నతి లభించింది.

**సీనియర్లకు నిరాశ!**

ఎమ్మెల్సీలుగా పదవీ విరమణ చేస్తున్న వారిలో సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఒకరు. ఇప్పటికే యనమల కుటుంబం నుంచి ముగ్గురు పదవుల్లో ఉండటంతో ఆయనకు మళ్లీ కొనసాగింపు ఇవ్వలేకపోయారని సమాచారం. యనమల కుమార్తె దివ్య ప్రస్తుతం తుని ఎమ్మెల్యేగా ఉన్నారు. వియ్యంకుడు పుట్టా సుధాకర్‌యాదవ్ మైదుకూరు ఎమ్మెల్యేగా, ఆయన కుమారుడు, యనమల అల్లుడు మహేశ్ ఏలూరు ఎంపీగా ఉన్నారు. యువతకు ప్రాధాన్యమివ్వాల్సిన పరిస్థితుల్లో ఆయన పేరును పరిగణనలోకి తీసుకోలేదని సమాచారం. దువ్వారపు రామారావు కోసం విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు గట్టిగా పట్టుబట్టినా, శాసనసభలో ఆయన సామాజికవర్గానికి చెందిన గళ్లా మాధవి (గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే) ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఆయనకు కొనసాగింపు ఇవ్వలేదు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.